REGD. No. HNL 18 ESTD: 1930 12-4-1991 శుక్రవారం రు. 1-50 లు

జమీన్‌రైతు

సంపుటి: 62 సంచిక 15 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్రఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్ :23649

సీట్ల పేచీలు ఇప్పుడల్లా తెగేట్లులేదు!

పార్లమెంట్ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం ఏ పార్టీలోనూ ఇంకా ఒక కొలిక్కి రాలేదు. అందరూ ఊగిసలాటలోనే వున్నారు. కాంగ్రెస్‌కు సంబంధించి ఈ అనిర్ణయ స్థితి మామూలే. నామినేషన్ల చివరిరోజువరకు రంగంలోవున్న అభ్యర్థు ప్రకటిస్తే అధిష్ఠానవర్గం మనసులో ఏముందో అర్థమౌతుందని, దాన్నిబట్టి తన అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పించుకునేందుకు వీలుగా అధిష్ఠానవర్గంపై వత్తిడి తెచ్చేందుకు తగు సమయం వుంటుందని పి సి సి అధ్యక్షుడు ఆశపడుతున్నారు.

10 స్థానాలలోమాత్రమే అభ్యర్థులను మార్చాలని ముఖ్యమంత్రి తలంపు?

అందరినీ తిరించి, ఒడిపించి, ఆశపెట్టి, ఢిల్లీ హైదరాబాదులమధ్య తిప్పి, ఆఖరిరోజు హఠాత్తుగా అనుకోనిపేరు ప్రకటించి అందర్నీ హతాశుల్ని చేయడం కాంగ్రెస్ సాంప్రదాయమే. అందువల్ల అభ్యర్థుల పేర్లు తేలేవరకు ఏ కాంగ్రెస్‌వాదీ బాధపడడంలేదు. ఒక్క పిసిసి నేత హనుమంతరావుకప్పు! అభ్యర్థుల పేర్ల పరిశీలన అందువల్లే ఆయన ముఖ్యమంత్రితో సంప్రదించకుండా ఏకపక్షంగా రెండు సార్లు ఢిల్లీలో ప్రదేశ్ ఎన్నికల సంఘ సమావేశాలు ఏర్పాటుచేసి భంగపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లేకుండా ఆ సమావేశం జరగడానికి వీలేదని అధిష్ఠానవర్గం తెగేసి చెప్పడంతో ఆయనకోపం పట్టరాకున్నది.

అయితే ముఖ్యమంత్రి ధోరణి ఇందుకు

హైదరాబాదు లేఖ

విచిత్రంగావుంది. అభ్యర్థుల మార్పుచేర్పులపై అధిష్ఠానవర్గం ఒక అభిప్రాయానికి వచ్చాక తుది నిర్ణయం తీసుకొనేందుకు ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశమైతే మంచిదని; అభ్యర్థులను ఇప్పుడే ఖరారు చేస్తే ముఠాతగాదాలు, పైరవీలు విజృంభించి, అసలు జాబితా తారుమారయ్యే ప్రమాదంవుందని జనార్దనరెడ్డి భావిస్తున్నారు.

9.10 స్థానాలుతప్ప ఒక్కవరికాకలో సిట్టింగ్ మెంబర్లకే అవకాశం ఇవ్వాలనేది ముఖ్యమంత్రి అభిప్రాయం. నాగర్ కర్నూలు, బొబ్బిలి హైదరాబాదు ఇమ్మంటలో ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థులులేరు. వీటిలో కొత్తవారే వుంటారు. అందువల్ల మార్పుజరిగే సీట్లసంఖ్య ఐదుకు మించవచ్చు. అవేమనేదే ప్రశ్న. ఏలూరులో ససేమిరా పోటీచేయనంటున్నారు కృష్ణ. గుంటూరు అడిగితే, అక్కడ రంగాగారి పేరే ఖాయమైంది. ప్రత్యామ్నాయంగా బాపట్ల కోరారు. ఆ సమస్య ఏమీ తేలలేదు.

దేశం అయోమయం

ప్రతిపక్షంలోనూ సీట్లపంపకం ఇంకా అయోమయంగా వుంది. సిపిఎం, సిపిఐ, జనతాదళ్ పార్టీలు మూడూ గొంతెమ్మ కోర్కెలు కోరుతుండడంతో గొంతులో పచ్చివెలక్కాయ అడ్డంపడినట్లు అల్లాడుతున్నారు ఎన్టీరామారావు. వీరిముగ్గురికీ రెండేసిచొక్కున అడ్డ, హైదరాబాద్‌లో ఒవైసీకి ఒకటి ఇచ్చి తక్కినవి తాను తీసుకోవాలని ఆయనతలంపు కాని మిత్రపక్షాలందుకు ఒప్పుకోవడంలేదు. వారిని కాదని ఒంటరిగా పోటీచేస్తే, ఓట్లు చీలి కాంగ్రెస్ లాభపడుతుంది; వారు కోరే గొంతెమ్మకోర్కెలు తీర్చితమంటే, పార్టీని చేజేతులా చంపుకోవడమౌంది. ..టూ నిర్ణయించుకోలేకపోతున్నాడాయన. అందువల్లే అభ్యర్థుల నిర్ణయాన్ని విశ్వామిత్ర విడుదం చేదని. ఏప్రెల్ 19. వాయిదా వేసి ఢిల్లీకివెళ్ళిపోతున్నారు. మిత్రపక్షాల రాష్ట్ర నాయకుల ధోరణిపై జాతీయనాయకులకు ఫిర్యాదుచేయడం ఆయన ఢిల్లీపర్యటనలోని ఒక కారణం. ★

మిత్రపక్షాల గొంతెమ్మ కోర్కెలతో ఎన్టీఆర్ గొంతులో వెలక్కాయ!

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

Ested 1983 PHONE : 26648

Nellore Central School

Rohini Nagar, Muthukur Road, Nellore-3
(Affiliated to Central Board of Sec. Education New Delhi)

Admissions Start from 14-4-1991
for JKG, SKG & 1 to IV Classes

HOSTEL FACILITY AVAILABLE
Bus and Van Service available for Students residing in Nellore Town

NOTE : 1) **JKG and SKG** Classes will function as usual in our **School at Gandhi Nagar** Behind Co-op. Central Bank Nellore-524 001

2) For full particulars, please contact our School Office at **Gandhi Nagar Nellore.**

K. S. RAO
CORRESPONDENT

స్మశానం ప్రక్క ఇల్లు ఎన్టీఆర్ ఎందుకు కొన్నట్లు?

గ్రహశాంతి పూజాపునస్కారాల్లో ఎన్టీ రామారావు యమబిజీగా వున్నాడు. అబిడ్స్‌లో అయితే ఇ దక్కే తెంస్తుందని ఆయన గోప్యంగా ఏ బారాహిల్స్ 18వ నంబర్ రోడ్‌లోకి మారాడు. గత ఎన్నికలలో అప్పిరావి అబిడ్స్ నివాసానికి వాస్తుపరంగా దోషాలున్నాయట ఫలితంగా రామారావుకు గ్రహాలు అనుకూలించటంలేదట. అర్జంటుగా గ్రహశాంతి అవసరమని తాంత్రికవారడు చెప్పడంతో రామారావు ప్రత్యేకంగా ఇల్లుకొని అందులోకి మారాడు అ ఇ ట్లో వంటవాడు మినహా మరెవరూ కనిపించటంలేదు. పగలంతా అబిడ్స్‌లోనే వుంటూ చీకటిపడ్డాక రామారావు కొత్త యింటికి వెళుతున్నాడు. రాత్రంతా అక్కడేగడిపి తిరిగి ఉదయాని కల్లా అబిడ్స్ చేరుకొని ఎన్నికల రథంలో కలియదిరుగుతున్నాడు.

తాంత్రికుల వలలో మళ్ళీ చిక్కుకున్నాడా?

గతంలోకూడా రామారావు నారారం, గండిపేటలో ప్రత్యేక కుటీరాలు ఏర్పరచుకొని ఇలాంటి కార్యక్రమాలే చేసినట్లు వార్తలొచ్చాయి గండిపేటలో ఆయుతే ఏకంగా శవపూజ చేసినట్లు ప్రచారం జరిగింది. ఇందులో నిజానిజాలెలావున్నా, రామారావు కొత్త ఇంటి వాతావరణం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఇంటికి కనుచూపుమేరలో స్మశానం, చుట్టూ మురికి వాడలు వున్నాయి. ఇలాంటి ప్రదేశంలో వుండటం అంత మంచిదికాదని, సెక్యూరిటీ కూడా వుండదని ఆయన సన్నిహితులు నెత్తీనోరూ బాదుకున్నా రామారావు వసేమిరా వినిపించుకోలేదు. వాస్తుపరంగా 'ఇరదత్రా' కొత్త ఇల్లు ఎంతో అనుకూలంగా వుందని ఆయన మురిసిపోతున్నాడట. ఇల్లు మారిన వేళావిశేషం ఎలా వుంటుందో వేచిచూడాల్సిందే.

ఖంగుతున్న విశ్వామిత్రుడు

పాపం రామారావు విశ్వామిత్రుడికి రోజులు బాగున్నట్లులేదు గత ఎన్నికలకు ముందు విడుదల చేద్దామనుకుంటే చిత్ర నిర్మాణం పూర్తి కాలేదు. తీరా ఇప్పుడు నిర్మాణం పూర్తయిందనుకుంటే సినిమాలో మతపరమైన అంశాలు' వున్నాయన్న కారణంగా చిత్రాన్నిచూసి సమీక్షించాలని ఎన్నికల ప్రధాన అధికారి నిర్ణయించారు. కాంగ్రెస్‌వాళ్ళుకూడా ఈచిత్రంపై అభ్యంతరం లేవదీశారు. హిందువులకు పరమ పవిత్రమైన గాయత్రి మంత్ర సృష్టికర్తగా విశ్వామిత్రుడు ఆరాధ్యుడు. అటువంటప్పుడు విశ్వామిత్రుడు ఓటర్లపైప్రభావం చూపుతాడన్నది కాంగ్రెస్ అభియోగం. కాషాయవస్త్రధారి, కపిలం జటధారుడైన విశ్వామిత్రుడు ముక్కుమూసుకొని హిమాలయాల్లో తపస్సుచేసుకొంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ ఈ కలియుగ విశ్వామిత్రుడు అందుకు భిన్నంగా సమాజంలోని దళితుల్ని చేరదీసి ఉద్ధరిస్తాడు వారికి రాజకీయాన్ని నూరిపోస్తాడు. సందుదొరికినప్పుడల్లా కాంగ్రెస్‌పై, రాజీవ్ గాంధీపై వ్యంగ్యాస్త్రాలు విసురుతాడు. అందుకే ఈ విశ్వామిత్రుడ్ని ఎన్నికలకు ముందు కాలు పెట్టకుండాచూడాలని కాంగ్రెస్ వాళ్ళు కంకణంకట్టుకున్నారు. రేపో మాపో సెన్సార్ చేయించి ఈ నెల 19న విడుదల చేసేందుకు రామారావు అన్ని ఏర్పాట్లు చేశాడు. రాష్ట్రమంతట సినిమావాల్‌పోస్టర్లు కూడా వెలిశాయి. వివాదంలో చిక్కుకున్న ఈ సినిమా సెన్సార్ దాటి అయినా వెళ్తుందా అన్న అనుమానం ఇప్పుడు 'అన్న'ను వేధిస్తోంది.

పెద్దల్లుడికి ప్రమోషన్

పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావుని లోక్‌సభలో పోటీచేయించి ఢిల్లీకి పంపాలని రామారావు నిర్ణయించాడు సురక్షితంగా వుండేందుకు బాపట్ల నియోజకవర్గాన్ని పెద్దల్లుడికి కేటాయించాడు ఢిల్లీలో ప్రస్తుతం 'తన'వాడంటూ ఎవరూలేరని రామారావు మధనపడుతున్నాడు. 'ఉపేంద్ర'ను క్రమంగా ఢిల్లీసీమనుంచి తప్పించేందుకు కూడా పెద్దల్లుడు వెళ్ళటం మంచిదని ఆయన భావిస్తున్నారు. ఏటొచ్చీ పెద్దల్లుడి కెపాసిటీ ఏమిటో రామారావు అంచనావేసినట్లులేదు; 'పలుకే బంగారమాయె'అన్నట్లు ఎప్పుడూ నోరుతెరవని దగ్గుబాటి ఢిల్లీలో నెగటం ఎలాగన్నది ఇప్పుడు 'దేశం'లో చర్చనీయాంశంగా మారింది. దగ్గుబాటి గనక ఢిల్లీకి వెళ్ళగలిగితే రాష్ట్రంలో తన లైను క్లియర్ అవుతుందని చిన్నల్లుడు చంద్రబాబునాయుడు తెగమురిసి పోతున్నాడట. ★

పినాకిని తీరం

అజ్ఞాతం నుండి వివాదంలోకి...

ముఖ్యమంత్రి శ్రీ జనార్ధన రెడ్డి దాదాపు రెండు దశాబ్దాలనుండి క్రియాశీల రాజకీయాంలో వుండడమేకాకుండా, ఏదో ఒక పదవిలో కొనసాగుతున్నాడు. ముఖ్యమంత్రిగాక చే ముఖ్యమంత్రి కాకుండానే మితిమీరిన అధికారాన్ని చెలాయించిన రోజులున్నాయి; జనార్ధనరెడ్డి మాట ప్రత్యక్ష శాసనంగా చెలామణి అయిన రోజులున్నాయి అటువంటి సమయాల్లోనే కేవలం గృహలక్ష్మిగానే అజ్ఞాతంగా వుండిపోయిన జనార్ధనరెడ్డి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మి ఇప్పుడు వున్నట్లుండి వివాదాస్పదురాలైందా అనిపిస్తుంది; అజ్ఞాతంలో నుండి ఒక్కసారి వివాదంలోకి అడుగు పెట్టిందా అనిపిస్తుంది.

ఆమె వివాదాస్పదంగా వ్యవహరించడం లేదు; వివాదాన్ని కొనితెచ్చుకోలేదు కాని జనార్ధనరెడ్డి వ్యతిరేకులు, కాంగ్రెస్ ప్రత్యర్థులు ఆమెను వివాదాస్పదురాలుని చేశారు; అనవసరంగా వ్యతిరేకం కెక్కించారు ఆమె ఏదైనా తప్పు చేసిందా? రాజకీయాలలో ఎన్నడైనా తలదూర్చిందా? రాజ్యాంగేతర శక్తిగా ఎప్పుడైనా తనను అసరా చేసుకొని అధికార దుర్వినియోగం చేసిందా? తప్పులున్నా లోపాలున్నా అభిమానులకు కనపడక పోవచ్చు ఏమీ లేక పోయినా ప్రత్యర్థులకు అన్నీ తప్పులుగానే తోచవచ్చు. కాని అభిమాన దురభిమానాలు లేని తటస్థులైనవారు ఏమి అభిప్రాయపడుతున్నారు? వారికి ఆమె పర్యటన అనుచితంగా తోస్తున్నదా? అలాంటివారికి ఆమె రాజ్యాంగేతర శక్తిగా కనపడుతున్నదా? ఎవరి భావాలు ఎట్లా వున్నాయో నాకు తెలియదుగాని, రాజ్యలక్ష్మమ్మగారి పర్యటనలు నెల్లూరులో రాజకీయాలలో ఏ వర్గంలో కూడా చర్చనీయాంశమైనట్లుంది.

రాజ్యలక్ష్మమ్మ పర్యటన వెంకటగిరి నియోజకవర్గానికి పరిమితమైనంత వరకు ఆక్షేపణీయం కాదని నా అభిప్రాయం. రెండు ఎన్నికలలో ఆ నియోజకవర్గంలో ఆమె జనార్ధనరెడ్డికంటే తక్కువ తిరగ లేదు జనార్ధనరెడ్డిది సభలు వుపన్యాసాల పైపైప్రచారంగా వుంటుంది కాని ఆమె ఆ గ్రామాలలో తొక్కని గడపవుండదు. జనార్ధనరెడ్డి సంవత్సరంపాటు మామూలు

—తరువాత 8వ పేజీలో

WANTED

Experienced candidates are required for the following posts for a private limited company based at Nellore.

1) Accountant : Graduate with minimum 5years of experience in any Private limited company
2) Clerks
3) Steno cum Typist (only ladies)

Salary will be comensurate with the qualification. Apply immediately

Advt Box No. 435
Zamin Ryot Nellore.-524 001



శ్రీ సాయి నిలయం

బాలబాలికల వసతిగృహం

Residential Home

తల్లిదండ్రులకు శుభవార్త

మీ పిల్లలు సరియైన వసతి గృహములేక బాధ పడుచున్నారా? అయితే తర్వపడండి.

మీ పిల్లలు ఏస్కూలు విద్యార్థులయినా కావచ్చు. వారికి వసతి కల్పించి సరియైన క్రమ శిక్షణతో, చదువునందు ప్రత్యేక శిక్షణ ఇస్తూ తాము తల్లిదండ్రులమధ్యే వున్నామన్న తృప్తినివ్వగల, వసతులు కల్పించగల ఏకైక వసతి గృహము.

హాస్టలు **15-5-91** నుండి ప్రారంభమగును.

25-4-91 నుండి సీట్లు రిజర్వు చేసుకొనబడును

ముఖ్యగమనిక :

ప్రత్యేకమయిన వైద్య సదుపాయములు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉత్తమ శిక్షణ ఇవ్వబడును


సంప్రదించు వేళలు: సా॥ 4 నుండి 8 గం॥ వరకు

వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

పర్లమూడి వెంకట శేషమ్మగారు

27/86, రవిన్యూకాలనీ (శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురువీధి)

ఎ. కె. నగరు-నెల్లూరు.



శ్రీ రంగనాథ పరబ్రహ్మణేనమః శ్రీమతే రామానుజాయనమః

శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి భగవత్ రామానుజులువారి అవతార పుష్పపల్లకి మహోత్సవము 20-4-91 తేది శనివారం

కార్యక్రమములు : ఉదయం 5 గంటలకు శ్రీ రామానుజులు వారికి శ్వేత ఛత్రములతో పేట ఉత్సవము

ఉదయం 7-30 గంటలకు పినాకిని నది నుంచి తీర్థమును వేంచేపుచేయుట; 8.30 గం॥కు శ్రీ రంగనాథస్వామివారికి శ్రీ రామానుజుల వారికి 108 అష్టోత్తర శతకలశములతో అభిషేకము; 12.30 గంటలకు తీర్థ ప్రసాదములు వినియోగము; సా॥ 7-30 నుండి 9.30 వరకు కోవూరు వాస్తవ్యులు జరుగుమల్లి వెంకయ్య అండ్ పార్టీ వారిచే ఆస్థాన కచ్చేరి; రాత్రి 9-30 నుండి 11 వరకు నెల్లూరు వాస్తవ్యులు, దేవరాజులు అండ్ పార్టీ వారిచే ఆస్థాన కచ్చేరి; రా॥ 11 గంటలకు శ్రీ రంగనాథస్వామివారి పుష్పపల్లకి మహోత్సవము. శ్రీ రామానుజులు వారికి విశేష పుష్పాలంకారము తోటి పేట వుత్సవము సంతపేటమీదుగా ట్రంకురోడ్డు, రాజవీధి వరకు ఉత్సవము జరుగును.

ఉభయకర్తలు : 1) శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డిగారు 2) శ్రీ మాగుంట సుధాకరరెడ్డిగారు 3) శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డిగారు

ధర్మకర్తలు, కార్యనిర్వాహణాధికారి

మ్యారేజి సీజన్, రంజాన్ పండుగకు లేటెస్ట్ ఫ్యాషన్లు, డిజైన్లకు విచ్చేయండి!



ఏ.సి. షో రూం, కాపువీధి-నెల్లూరు.

జమీన్‌రైతు

చిత్రం గందరగోళం!

ఎన్నికల ముందు దేశ రాజకీయ చిత్రం గందరగోళంగా వుంది. రాజకీయపార్టీలు, రాజకీయనాయకులు ఏ క్షణంలో ఏ వైఖరి అవలంబిస్తారో, ఏ పార్టీ ఏ పార్టీతో సర్దుబాటుకు సిద్ధమవుతుందో, ఏ నాయకుడు ఏ నిమిషంలో ఎటుదూకుతాడో, ప్రజల మనోభావాలు ఎట్లావున్నాయో అంతా అయోమయంగా, అగమ్యగోచరంగా, అనూహ్యంగా వుంది. దేశ శ్రేయస్సు, ప్రజాసంక్షేమం, సిద్ధాంతాలు, విధానాలు, నీతినియమనిబాయతీలు గాలికి వదిలేయబడ్డాయి. అధికారానికి రావడానికి అడ్డదార్ల తొక్కడం, అడ్డమూళ్ళు తొక్కడం ఒక్కటే రాజకీయవాదులనుసరిస్తున్న రాజమార్గం అయిపోయింది. ప్రజాస్వామ్య విధానంతో పొందిన పరిణతికి ప్రపంచ పొగడ్తలందుకుంటున్న భారతదేశపు నేటి హృదయవిదారక రాజకీయదృశ్యం ఇది!

ఓటర్లు విజ్ఞతతో ఓటువేసేట్లుంతే వారి ముందున్నవి మూడే మూడు ప్రత్యామ్నాయాలు: ఐదేళ్ళు సుస్థిరపాలన నివ్వగలిగి, దేశ సమగ్రత సమైక్యతలను కాపాడగలిగిన పార్టీకి అధికారాన్నివ్వడం; వ్యక్తుల ప్రాబల్యంతో అధికారాన్ని హస్తగతంచేసుకోడానికి, ఒకపార్టీ పట్ల ద్వేషవైఖరితో అవకాశవాదంగా, అపద్ధర్మంగా చిల్లరమల్లర పార్టీలు ఒకటై, నాలుగురోజులు కూడా ఒద్దికగా వుండలేక నమ్మిన ప్రజలను నట్టేటముంచే పార్టీలకు దేశాన్ని అప్పగించడం; అదీకాకుంటే, మత విద్వేషానలంతో దేశాన్ని రక్తపాతం పాలుగావించే పార్టీచేతికి పాలనా పగ్గాలు పట్టివ్వడం... ఓటర్లు తాము అనుసరించతగిన మార్గమేదో నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైంది.

పేరువేరై నాకాని బి. జె. పి, విశ్వహిందూపరిషత్తు, ఆర్. ఎస్. ఎస్, శివసేన వగైరా వగైరాలన్నీ ఒకటేనని తేలిపోయింది; వాటి నిజ రంగు బయటపడిపోయింది. రామాలయం పేరుతో హిందువులఓట్లు కొల్లగొట్టాలని, భారతదేశాన్ని హిందూదేశం గావించి హిందూరాజ్యాన్ని స్థాపించాలనేది వారి అంతరంగికలక్ష్యం. అద్వానీ రథయాత్రతో, అయోధ్య సమస్యతో అనేక ప్రదేశాలలో మతకల్లోలాలతో నరమేధం జరిగిపోయింది అధికారం వీరిచేత చిక్కినపుడు పరిస్థితి ఎంత దారుణంగా వుండబోతుందో? వూరువాడలలో పల్లెపట్టణాలలో రక్తంఏరులై ప్రవహించదని ఎట్లావిశ్వసించడం? కుల మత ప్రాంతీయతత్వాలకు అతీతంగా సమైక్యపోరాటంద్వారా వేలాదిమంది సేవాత్యాగాలు బలిదానాలతో సాధించుకున్న స్వరాజ్యం ఇటువంటి భారతదేశం కొరకా?

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం ఎన్నిపార్టీల ఇష్టాయిష్టాలమీద, ఒత్తిడులు ప్రభావాలతోనై పనిజేయవలసివచ్చిందీ; తన విధానాలను పరిస్థితులకనుగుణంగా ఏవిధంగా మార్చుకుంటూ, చివరకు భాగస్వామ్య పార్టీలలో ఒకటైన బి. జె. పి. తనబలాన్ని వుపసంహరించుకోవడంతో ఎట్లా కూలిపోయిందీ అందరికీ తెలిసిందే. తన ప్రభుత్వ వునికికోసం, తననాయకత్వపు ప్రజారంజకతకోసం మండల కమిషన్ రిపోర్టుతో వి. పి. సింగ్ దేశాన్ని ఎట్లా మంటలపాల్జేసింది తెలియనిది కాదు.

తన ప్రధానిత్వంకోసం చంద్రశేఖర్ జనతాదళ్‌ను నిలువునా చీల్చాడు. కాంగ్రెస్ అండతో నాలుగునెలలు ఏలాడు; అది ఎప్పుడు దూరమైందో చంద్రశేఖరూ అప్పుడే పతనమైనాడు. చంద్రశేఖర్ ప్రధాని అయిన కొత్తల్లో అన్నిరాష్ట్రాల్లో ఆ పార్టీశాఖలున్నట్లనిపించింది. రెండు రాష్ట్రాల్లో ఆ పార్టీ ప్రభుత్వాలు వుండినాయి ఈనాడు చంద్రశేఖరు, ఆయనతోటి వ్రేళ్ళమీదలెక్కపెట్టదగిన పదిమంది నాయకులు మాత్రం మిగిలారు.

ఈవిధంగా నమ్మి రెండుసార్లు అధికారం చేతిలోపెడితే, కీచులాటలు చెలగాటాలతో వ్యవహరించి ప్రజలను నట్టేటముంచారు. అటువంటి నిర్వాహకులకు అధికారమివ్వడమా?

ఓటరు దీర్ఘంగా ఆలోచించి తొందరపాటులేకుండా సంయమనంతో సరైన నిర్ణయం తీసుకోవలసిన వివమసమయమిది. నేడు దేశానికి కావలసింది సుస్థిరప్రభుత్వం; సమగ్రత సమైక్యతలు, శాంతి అభివృద్ధులను ప్రసాదించగల ప్రభుత్వం. ఓటరు నిర్ణయంమీద దేశ భవిష్యత్తు ఆధారపడివుంది.

జమీన్‌రైతు

11-4-1941

12 పేజీలు అణా

నెల్లూరు ముచ్చట్లు

మల్లప్పకాల్వ బాధ

మల్లప్పకాల్వ బాధలూస్తే వైరరికి దుఃఖం తెలుస్తుంది. కాల్వ పండిందంటే ఆ దోమలనే గండభేరుండ పక్షులబారి ఏమి చెప్పను? ఆ కొక్కెక్కె కోమ యొక్క ఆ విశాల రెక్కలమీద మాతి జేశభక్తుల దేశిరెడ్డి శేషురెడ్డిగారివంటి మహాశయులు కాలువుదీరి విశ్రమించవచ్చు, హ సహాధి కత్తైల సహితంగా!

అందుకని రెంటేళ్ళుగా తప్పదవ్వడు చెడ్వనీళ్లవదిలితే 10 రోజుల ఆదాదు అవకాశమించరింకయ్యు. కొత్త కమీషనరుగారు ఈ మా దోమల పీడ వదను పారించి వెంటనే ఈ బాధ తొలగించాలి.

రామచంద్రారెడ్డిగారి సెనేట్‌సభ్యత్వం

జెబరాడ రామచంద్రారెడ్డిగారు రిజిష్టర్డు గ్రాడ్యుయేట్ల నరపున అధిక సంఖ్యాకులచే ఆంధ్ర సెనెట్‌కు ఎన్నుకోబడ్డారు వ్యతిరేకంగా నిను కొన్నవ్వడు రెడ్డిగారిని క్యాడ్ సెలక్షన్ కాదు. వైస్ ఛాన్సలర్ పదవి పిలిచి పరిశీలించిదల కాంగ్రెస్ మాతృదేవత ఏమంటుందో?

సత్యాగ్రహ వార్తలు

నెల్లూరు జిల్లాలో ఇప్పటికి సత్యాగ్రహం చేసినవారు 112గురు. మార్చి 1 తేదీ నుండి ఈనాటివరకు 88 గురు సత్యాగ్రహం చేశారు. మార్చి 27 నుండి నేటివరకు 14 గురు సత్యాగ్రహం చేయగా, ఆర్గురు అరెస్టయినారు; మిగతా 8 లో ఇద్దరు రిమాండులో వున్నారు; ఆర్గురు ఢిల్లీయాత్రికులైనారు. శిక్షలు 2 మొదలు 9 మాసాలవరకు, 250 మొదలు 1000 రూ. వరకు జుల్మానాలు విధింపబడినవి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

రంధ్రాన్వేషి

రేబాల లచ్చయ్య ముస్లింలీగా? పూర్వం పల్లెంలో హిందువులే పీర్ల పండగలు చేసేవారు. నా పూర్వ హిందయ్య, కనుమూరు వస్త్ర యొక్క అన్యమతం నాయకత్వం హిందువులలో వున్నా, అది మతానికి సంబంధించనంతవరకు స్వమతంలో ఏ క్లేశం లేనంతవరకు సరిపోయింది. కాని రాజకీయాలలో, అందులో ప్రభుత్వానికి-కాంగ్రెసుకు-దేశానికి- ముఖ్యంగా హిందూమతానికి విరోధిగా కన్పించే ముస్లింలీగ్‌తో ఏ హిందువుగాని పొత్తు కలిగి వుండగోటం చెంగ కప్పవుండదు ఇక రేబాల లచ్చిరెడ్డిగారు రామస్వామినాయుడుగారి కమ్యూనల్ గారిలో ముస్లింలీగు సభకు 25 రు/లు "ఈ సందర్భంలో దీపించి చనిపోయిన 25 వేల మద్దిపరవాలు" అని ఇవ్వటం విశ్వమానవ సోదరాత్వమా? విశాలమా? దేశాల తిరిగిన ఫలితంగా ఏర్పడిన మానసిక పరిపక్వమా? దీనికి ఇంట అమంతల్ల సుబ్బ కృష్ణరావు బహద్దర్ వారట! బహుశా పీఠికి మాది మరి తప్పిపుంటుంది.

ఈ లచ్చయ్యగారే అమాంతంగా విదేశీ సూటుతోనే సత్యాగ్రహం చేసి సకళత్రంగా జెయిలుకు పోతారట అప్పను, శ్రీమంతులు ఏమి చేసినా రాణిస్తుంది.

అంబేద్కర్ విగ్రహం నగరానికి శోభనిస్తుంది!

జ్ఞానసంపాదనను ఒకతపస్సుగా స్వీకరించి, కష్టాలకు కతగండ్లకు ఎదురీది, భారతదేశమే గర్వించదగిన మహోన్నత వ్యక్తిగా ఎదిగిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని వి. ఆర్ కళాశాలకు ఎదురుగా నెలకొల్పడం ఎతైనాసముచితం. నేటి నెల్లూరు నగరానికి ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న స్థలం నడిబొడ్డువంటిది. ముఖ్యంగా విద్యార్థి సంస్థలకు స్ఫూర్తిదాయకంగా ఈనెల 14 తేది, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా ఆవిష్కృతం గానున్న ఈవిగ్రహం, చక్కని కూడలిలో నిలపబడడం నగరశోభకే నిండుదనాన్నివ్వగలదు అల్లరి చిల్లరి ఆకతాయి రోడ్‌సైడ్ రోమియోలకు ఆయన విగ్రహమైనా జీవితలక్ష్యాన్ని చూపగలదా? చూపాలనే ఆశిద్దాం!

నెల్లూరు —ఎస్. ఎస్. కాంత్

"తంగన్న మీద నాకు జాలికల్గుతున్నది"

ఏప్రెల్ 6 తేది జమీన్‌రైతు పత్రికలో, కొత్తపల్లూరుమండలాధ్యక్షుడు శ్రీ కోదూరు శ్రీరంగారెడ్డిగారిచేత "జనవాణి" లో నా మీద ఒక ప్రకటన ఇప్పించారు. ఇదివరం ముఖ్యమంత్రి కుటుంబం మీద వచ్చిన నిందను నేను టోపోర్స్‌తో పోల్చినట్లు శ్రీ కోదూరు శ్రీరంగారెడ్డిగారిచేత వ్రాయించారు. ఈ మాట నేను ఎక్కడాఅనలేదు. మీ పత్రికలో తప్ప, ఏ పత్రికలోనూ నేను టోపోర్స్‌తో పోల్చినట్లురాలేదు. ఇది రాజీవ్‌గాంధీగారికి నా మీద దురభిప్రాయం కలుగడానికి పన్నిన కుట్ర, పాపం కోదూరు శ్రీరంగారెడ్డిగారు స్వయంగా ప్రకటనలు వ్రాయలేరు ఎవరో వ్రాస్తే సంతకం పెట్టివుంటారు రంగన్నమీద నాకు జాలి కలుగుతున్నది.

—నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
ఎం. ఎల్. ఎ.
(మాజీ మంత్రి)

హైదరాబాదు.

టివికి కరెంట్ గ్రహణం

81 తేది ఆదివారం మధ్యాహ్నం టివిలో 'విప్రనారాయణ' తెలుగు చలనచిత్రం ప్రసారమయ్యే సమయంలో హఠాత్తుగా కరెంట్ సరఫరా నిల్చిపోయింది. గంటకుపైగా టివిలుపనిచేయలేదు జాతీయ ప్రసారాలలో రెండు నెలలకు ఒకటిగాని తెలుగుచిత్రంరాదు. విప్రనారాయణ వంటి మంచిచిత్రంచూసే అవకాశం నెల్లూరీయులకు లేకుండా చేసింది విద్యుత్ శాఖ.

పరీక్షల కాలం ఇది. కిండర్ గార్డెన్ స్కూల్సు నుంచి డిగ్రీకాలేజి విద్యార్థులవరకు పరీక్షలలో నిమగ్నమై వున్నారు. వారి పాలిట కరెంట్ కొరత శాపంగా పరిణమించింది. కనీసం పరీక్షలు అయిపోయే వరకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 8 గంటల కాలానికే కరెంట్ కోతను పరిమితం చేయకూడదా?

నెల్లూరు —ఎం. వి. రావ్

రావూస్
కోచింగ్ సెంటర్
17/584, చాకలివీధి, (లీలామహల్ వెనుక) నెల్లూరు-1.
ఫోన్స్ : 26046, 23781

EAMCET-91 షార్ట్ టర్మ్ కోచింగ్
ఇంజనీరింగ్ మే 1
మెడికల్ మే 3
తేదీలలో ప్రారంభం

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్
మొదటి బ్యాచ్-ఏప్రెల్ 12
రెండవ బ్యాచ్-ఏప్రెల్ 19
మూడవ బ్యాచ్-ఏప్రెల్ 26
నాలుగవ బ్యాచ్-మే 4

APRJC ఎంట్రన్స్ కోచింగ్
మొదటి బ్యాచ్-ఏప్రెల్ 12-రెండవ బ్యాచ్-19

Pre EAMCET (For Junior Inter Students)
మే 18 నుండి ప్రారంభం (45 రోజులు)

విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరు హాస్టలు వసతి కలదు.
రు. 100/- M.O/D.D. పంపి సీటు రిజర్వు చేసుకోవచ్చు.

KEERTHI Ads. -కరెస్పాండెంటు

బడ్జెట్ పరిశీలన

ఆదాయం తగ్గి ఖర్చు పెరిగింది- మునిసిపాలిటీ అధ్వాన్నస్థితి!

నెల్లూరు మునిసిపాలిటీ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా తయారౌతోంది; రోజురోజుకీ ఇదొగతికి దిగజారుతున్నది. ఛైర్మన్ శ్రీ బి రమేష్ రెడ్డిగారు ఎంత అంకితమైన పదాలతో తనపనులను సమర్థించుకోజూచినా, మాయ మాటలతో మభ్యపెట్టజూసినా, వాస్తవ పరిస్థితి మాత్రం ప్రతి నెల్లూరు పౌరుడూ ఆందోళన పడవలసిన, అంటుడి చెందవలసిన దుస్థితిని చేరుకుంటున్నది. 1991-92 సంవత్సరానికి ఛైర్మన్‌గారే ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఈ దుస్థితికి అద్దపడుతున్నది.

ఈ సంవత్సరానికి 9 కోట్లా 68 లక్షలా 28 వేల 026 రూపాయల ఆదాయపు అంచనాతో, రు 9,88,49,648 ఖర్చుతో బడ్జెట్ ప్రతిపాదించారు. గత సంవత్సరం అంచనాలకు తీసికి పొంతనలేదు. నిరుటి ఆదాయపు అంచనా దాదాపు 11 కోట్లు; వ్యయం 10 కోట్లా 6 లక్షలు; మిగులు 90 లక్షలు. కాని వాస్తవంలో ఆదాయం 7 కోట్లుకూడారాలేదు. ఖర్చుకూడాఅంతే. బడ్జెట్ ప్రతిపాదనలకు, వాస్తవరాబడికి మధ్య వ్యత్యాసం 3 కోట్లు. దాన్ని బట్టే అర్థంచేసుకోవచ్చు ఆ బడ్జెట్‌ను ఎటువంటి కేవలంకెం ఆధారంగా రూపొందించారో! కోట్ల రూపాయల పనుల కాగితాంపై చూపించి, బి.డబ్ల్యూపిల్సి, ప్రజలను మభ్య పెట్టడానికి బడ్జెట్‌ను సాధనంగా వాడుతున్నారు మునిసిపల్ నేతలు. 11 కోట్ల రాబడి అంచనా వేస్తే 7 కోట్లుకూడారాని కారణంఏమిటో ఏ అధికారీ వివరించలేదు; కౌన్సిలర్లు అడగలేదు.

ఈ ఏడాది బడ్జెట్ అంచనాలలో

సింహపురి

పన్నులరూపేణా మునిసిపాలిటీకి రాగలదనుకొంటున్న ఆదాయం రెండుకోట్లా 84 లక్షలు; గత ఏడాదికంటే ఇది 76 లక్షలు తక్కువ ఏటికేడాది పన్నులు పెంచుకుంటూ పోతున్నప్పుడు, ఆ రూపంలో వచ్చే ఆదాయం ఎందుకు తగ్గుతున్నదో పరమాత్ముడికే ఎరుక. మొత్తం బడ్జెట్‌లో సిబ్బంది జీతభత్యాలకు 36 శాతం. 3 కోట్లా 52 లక్షలు పోతున్నాయి.

ఆదాయం తగ్గినా ఖర్చుమాత్రం బాగా పెరిగింది. నిరుటికంటే 3 కోట్లా 17 లక్షలు అధికంగా వ్యయం చేయబోతున్నారు. మొత్తం 9 కోట్లా 88 లక్షల ఖర్చులో అభివృద్ధి కార్యక్రమాల వాటా కేవలం 3 కోట్లా 80 లక్షలు. ఇదికూడా కాకుల లెక్క. సంగ్రహ పట్టికలో ఈ సంఖ్య చూపారు కాని, విడివిడిపనుల మొత్తాన్ని కూడితే 2 కోట్లా 59 లక్షలు దాటడం లేదు. తక్కిన 70 లక్షలు ఏ "అభివృద్ధికి" కి వెచ్చిస్తారో తెలియదు.

అభివృద్ధి పనుల్లో పెద్దపద్దు రోడ్లు; కోటి 11 లక్షలు ఖర్చు పెడ్తారట గత ఏడాదీ అంతేమొత్తం చెప్పారు. కాని, అందులో పదవశాతం రోడ్లుకూడా కొత్తగా వేసినట్లు పౌరుల కెవరికీ కన్పడడంలేదు. కాగితాంపై మాత్రం కోటి రూపాయలు ఖాళీ అయిపోయాయి.

డేగా నారసింహారెడ్డిగారి సమాధి పేరిట నిర్మించే కళ్యాణమండపానికి 15 లక్షలు ప్రతిపాదించారు. గతసంవత్సరం ఈ పనికి రెండులక్షలా 22 వేలు ఖర్చు చేశారట. కాని, ఆ స్థలంలో అంత మొత్తం ఖర్చుచేసిన దాఖలాలు కాగడావేసివెతికినా కన్పడవు. అదే మునిసిపల్ మాయాజాల మహిమ నారసింహారెడ్డిగారూ మీకళ్యాణ మండపాన్ని మీరే కట్టుకోండి, మునిసిపాలిటీకి అప్పచెప్తే మీ తరంలోనే మండపం శిథిలంకావడం ఖాయం.

—కారవ 9 వ పేజీలో

సణుగుడు

* పి డబ్ల్యుడి ఆఫీసుకు పట్టిన కుళ్ళు కడిగేవారెవరూ లేరా?

నెల్లూరు పి డబ్ల్యు డి కార్యాలయం పూర్తిగా కుళ్ళిపోయింది. అవినీతి దుర్వాసనతో ... పగిలిపోతున్నాయి. లంచాలు తినడం ఈ రోజుల్లో పెద్ద తప్పుకాదు; అవినీతికి పాల్పడడమూ నేరంకాదు. అవి చేయని వారు అసమర్థుడిక్రింద, దద్దమ్మక్రింద పరిగణింపబడుతున్నారు; లంచాలుమేసి బొజ్జలు పెంచినవాడు గౌరవనీయుడుగా, కార్యదక్షుడుగా గౌరవింపబడుతున్నాడు. ప్రభుత్వ డబ్బుముక్రింద చలానా కట్టక పోయినా పని జరిగిపోతుందికాని, పర్సెంటేజీలు, కమీషన్లు, మామూళ్ళు చెల్లించనిదే కాగితం కదలదు, ఏ ప్రభుత్వ కార్యాలయంలో! మంత్రి కాదుకదా, వాడిదేవుళ్ళు దిగివచ్చినా, గుమాస్తా చేతిలో ఐదువు పెట్టకుండా పనిచేయించుకోలేడు. ఇటువంటి పరిస్థితులలో అవినీతిమయమైందనే కారణాలతో పి డబ్ల్యు. డి కార్యాలయాన్ని విమర్శించడం అనవసరం. గొంగడిలో అన్నంతింటూ, వెంట్రుకలేనట్లుండా విమర్శ

అయితే నెల్లూరు పి డబ్ల్యు డి ఆఫీసు అంటామేత స్థాయినుంచి, పర్సంటేజీ తంతుకాల స్టేజిదాటి, బందిపోట్ల స్థాయికి చేరిపోయింది దారిదోపిడీలుచేసి వాటాలు పంచుకున్నట్లు ప్రజాధనాన్ని ఆ కార్యాలయంలో కూర్చుని పంకాలు చేసుకుటున్నారు. దొంగలుదొంగలు ఊళ్ళు పంచుకున్నట్లుడిబ్బన్లవారీగా గల్లాజంపనులు పంచుకుటున్నారు. ఇదివరకు పనిచేసి, కాంట్రాక్టర్లచేత చేయించి, అందులో కొంత కాజేసి దిగమింగేవారు. ఇప్పుడు పనంటూ చేయకుండానే బిల్లులు వ్రాసేసి ప్రభుత్వ ఖొక్కసానికి తూట్లు పెడుతున్నారు. ఇంతటి నిలువుదోపిడీ కాలద్దే ఒక అధికారికి మరొక అధికారికి మధ్య వాటాలు కుదరకుంటేదు. ఆ

డోలేంద్ర

దురాశగా మారి, గుడినేకాక గుడిలో నిలింగాన్ని సైతం ఆరగించుకోవాలనే అత్యాశకులోబుతంతో అధికారులు పీంతాలం మారితితయారై పోయారు. పతిరూపాయల పిక్ పాకెట్ చేసే దొంగని నడిబీధిలో నిలబెట్టి తలా ఒక దెబ్బవేస్తుందిసమాజం; ఏ ఇంటికో కన్నంపెట్టి పది సవర్లనగలు తస్కరించే దొంగను పోలీసులు లాకప్‌లో పెట్టి చిత్రహింసలు పెడ్తారు. కాని, ప్రజల ధనాన్ని పబ్లిక్‌గా, నిర్భయంగా, నిస్సంకోచంగా, ఘరానాగా దోచుకొని తింటున్న ఈ కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మాత్రం ఇదే సమాజం పెద్దమనుషులుగా గౌరవిస్తుంది; వేదికలెక్కించి ఉపన్యాసాలిప్పిస్తుంది; వేలకువేల జీతాలిచ్చి పోషిస్తున్నది

ఒక్క నెల్లూరు పిడబ్ల్యుడి ఆఫీసులో, పద పదిహేనేళ్ల ఇవతల అధికార్లు,

—కారవ 8 వ పేజీలో

ది నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నం. 2319-నెల్లూరు

స్థాపితం : 1917 — ఫోన్ నం. 26586

17/39 & 40 తిప్పరాజువారివీధి, నెల్లూరు-1.

"ప్లాటినం జూబ్లీ సంవత్సర సందర్భంగా డిపాజిటర్లకు స్వాగతం

మీ మిగులు ద్రవ్యములను నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకునందు డిపాజిట్ చేయండి. జాతీయ బ్యాంకులకంటె (ఒక్కశాతం 1%)అదనపువడ్డీ పొందండి

అతి త్వరలో నెల్లూరు నడిబొడ్డులోని గాంధినగర్‌లో స్వంత గృహములో ప్రవేశించనున్న బ్యాంకు సేఫ్ డిపాజిట్ లాకర్లతో అందరికి అవకాశం కల్గించనున్న అర్బన్ బ్యాంకు 75 సంవత్సరములుగా నెల్లూరు పట్టణములో పేద, మధ్యతరగతిప్రజలకు ఋణాలు మంజూరుచేస్తూ ఎనలేని సేవచేస్తున్న ఏకైకబ్యాంకు నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు. బ్యాంకింగ్ లైసెన్సు పొందబడి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోనున్న బ్యాంకు డిపాజిట్ ఇన్స్యూరెన్సు గ్యారంటీక్రింద ప్రతి రు. 30,000/-ల డిపాజిట్లు వరకు డిపాజిట్ ఇన్సూరెన్సు స్కీముకలదు. జిల్లాలో సహకార రంగంలో సమర్థవంతంగా అభివృద్ధి పొందిన ఏకైక బ్యాంకు.

డిపాజిట్లపై వడ్డీరేట్లు 10-10-90 తేది నుండి

1. 46 రోజులకు పైబడి 1 సం॥లోపు 9%
2. 1 సం॥ అంతకు పైబడి 2 సం॥ లోపు 10%
3 2 సం॥ అంతకు పైబడి 3 సం॥ లోపు 11%
4 3 సం॥ అంతకు పైబడిన కాలమునకు 12%

సేవింగ్సు డిపాజిట్లపై 6%

కరెంటు డిపాజిట్లపై ½%

కె.వి. రమణయ్య
అధ్యక్షులు

ఒక ఉద్గ్రంథం "ఆనందనిలయం"

పదకవితా పితామహుడని పేరెన్నికగన్న తాళ్లపాక అన్నమాచార్యుల రెండవ కుమారుడు పెద తిరుమలాచార్యులు, తన తండ్రివలెనే ఆయనకూడా సంకీర్తనకుసుమాలతో తిరుమలేశుని అర్చించారు. ఆయన ఆధ్యాత్మిక సంకీర్తనలలో రెండు వందల సంకీర్తనలను ఎన్నుకొని వాటికి శ్రీ ముదివర్తి కొండమాచార్యులు చేసిన 'సీసపద్యానుసృతి'యే ఈ గ్రంథం.

తెలుగు సారస్వత ప్రపంచాన్ని వచన కవిత్వం తన ఏకచ్ఛత్రాధిపత్యం క్రిందికి తెచ్చుకొని ఏలుబడిసాగిస్తున్న ఈ రోజుల్లో ఛందోబద్ధమైన సాంప్రదాయక కవిత్వం చెప్పి సాహిత్య ప్రియులను మెప్పించగల కొద్దిమంది కవులలో శ్రీ కొండమాచార్యులు ముందువరుసలో ఉంటారు. వారి సాహిత్య వ్యవసాయాన్ని గురించి విహంగ వీక్షణంగా కళాప్రపూర్ణ శ్రీ మదురూరు కోదండరామరెడ్డి వ్రాసిన వ్యాసం ఈ గ్రంథానికి గలమానికలాంటిది శ్రీ కొండమాచార్యులు కరుణరస భరిత కావ్యాలు వ్రాయడంలో సిద్ధహస్తులు. వారి 'నారాయణమ్మ,' పూర్ణాహుతి' అన్న లఘుకావ్యాలే దీనికి నిదర్శనం. భక్తి, కరుణ రసాలు అప్పచెల్లెళ్లవంటివన్న మాట అనుభవైకవేద్యము. శ్రీ కొండమాచార్యులు ఇదివరకే తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలను కొన్నిటిని 'అమృతసారము', 'బ్రహ్మగాంధర్వము', 'అన్నమయ్య చిన్నపాలు' అన్న పేర్లతో పద్యాలుగా పరివర్తింపచేసివున్నారు. ఆ క్రమంలోనిదే ఈ గ్రంథంకూడా. ఇది భక్తి ప్రబోధక రచన

తెలుగులోని పద్య కావ్యాలనుగానీ, గేయ కావ్యాలనుగాని ఒరలా తెలుగులోనే

గ్రంథసమీక్ష

ఆనందనిలయము

రచయిత

ముదివర్తి కొండమాచార్యులు

ప్రతులకు

రచయిత: 18-1-214, కె టి. రోడ్డు తిరుపతి-517507

వెల: రూ 35-00.

—: సమీక్షా కర్త :—

కె. పి. నారాయణరావు

పద్యకావ్యాలుగా ఇదివరకు ఎవరూ అనువదించినట్లుగానీ, అనుసరించినట్లుగానీ కనబడదు తెలుగులో ద్విపద కారకము ఉన్నది కానీ దానిని సంస్కృతమూలానికి అనువాదమనవచ్చునేమో గానీ కవిత్రయ కృత ఆంధ్ర మహాభారతానికి ద్విపదానుసృతి అనగలమా? పదునాల్గవ శతాబ్దానికి చెందిన జెఫ్రీచాసర్ అన్న ఆంగ్లకవి ఆ కాలపు ఇంగ్లీషు భాషలో వ్రాసిన 'ది క్యాంటర్‌బరీ టేల్స్' అన్న పద్యకావ్యాన్ని -ఆ భాష ఇప్పటి ఇంగ్లీషు భాషకన్నా ఎంతో భిన్నము, దురవగాహము అయినందుచేత- నెవిల్‌కాగ్‌హిల్ అన్న రచయిత ఆధునిక ఆంగ్లభాషలోనికి పద్యరూపంలోనే పరివర్తితం చేశాడు. ఇటువంటి దృష్టాంతాలు తెలుగులో ఉన్నట్లులేదు.

పెద తిరుమలాచార్యులు తెలుగులోనే సంకీర్తనలను వ్రాసినాడు కదా ఆ సంకీర్తనల భాషకూడా దురవగాహమైనది కాదు కదా. ఒకవేళ ఏవైనా సంకీర్తనలు వ్యాఖ్యానాన్ని అపేక్షిస్తున్నట్లయితే, తమ

—కారవ 9 పేజీలో



CROWN-TV

With Technical assistance from NEC Japan

అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు

శ్రీనివాసా సాండ్రీ ట్రంక్‌రోడ్-నెల్లూరు

ఫోన్ 5428

నెల్లూరు రాజకీయాల్లో విలక్షణుడు

అభ్యర్థులు

నిర్దిష్ట వర్గీయులు నెంబర్ మార్పు చేస్తే తప్ప ఒంగోలు పార్లమెంటు సీటుకు శ్రీ ఎం. రాజమోహనరెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థిత్వం దక్కే అవకాశాలు లేవంటున్నారు. ఆయనకు సీటు రాకుంటే అది పరిణామాల్లో భాగమే అవుతుంది. రాజమోహనరెడ్డి నియోజక వర్గంలోని కానివ సభ్యులను, ముఖ్యమంత్రిని గర్వపడేలా చూడడాన్ని ఏమనాలో తెలియదంటారు. తన లోక్‌సభ పుంత పాత రాజకీయం సంపాదించిపెట్టే అభ్యర్థిత్వం ఆయన్ని కాదని పోయేవారు గెలిపించేది ఢిల్లీ గారు కేవలం దివంగతులు అనే స్పృహ ఆయనకు లేకుండాపోవడం శోచనీయం.

ఒంగోలుకు పీసీ పటురు కృష్ణ పేరు బయటకు వచ్చింది; ఆయన్ను బాధ్యత చేపట్టనివ్వాలని జరుగుతున్నాయట. ఆయన అభ్యర్థిత్వమే ఖరారైతే తెలుగుదేశం అభ్యర్థి శ్రీ బేగా నారసింహారెడ్డి పునరాలోచనలోపడతాడేమో!

నెల్లూరుకు రెండోసారి అభ్యర్థిగా ఒక ఆరుంధతీయుణ్ణి పెట్టమని ఢిల్లీ నుండి ఒత్తిడి వస్తుందా అనే ప్రచారం జరుగుతున్నాయి. అలా జరిగితే ఆరుంధతీయుడెవ్వరూ ఈ సీట్లకు ఎన్నికకారేదు. ఆరుంధతీయ అభ్యర్థి తప్పక పోతే పట్టణ దూరమైన ఒక కొత్త యువతి పుంతపుంచవని మిలిటరీవాలని సెంటర్లో పుకారు. అభ్యర్థి బలంగావుంటే శ్రీ పుచ్చలపల్లి పెంచలయ్యకే పరిస్థితి లాభిస్తుంది. ఆయన శ్రీనివాసులురెడ్డి సేవలో నిలారైనా, ఇరవం వ్యతిరేకతకు అంతగా గురైనవాడుకాదు.

నెల్లూరులో సి.పి.ఎం., తె.దే. ఎవరైనా ఒక ప్రాస్తున్న సమయానికి తేలలేదు. సీటు మాకే దక్కకపోతే అభ్యర్థి పేరు చెప్పనం అంటారు శ్రీ జక్కా వెంకయ్య — ఐక్య ప్రమాణికతతో! బి.జె.పి దృష్టిలో మూడుపేర్లు పరిశీలనలో వున్నట్లున్నాయి. బి.జె.పి అఖిలభారత అధ్యక్షుడు శ్రీ మురళీమనోహర్ జోషి 17తేది నెల్లూరు వస్తున్న సందర్భంలో అక్కడ జరిగే బహిరంగసభలో అభ్యర్థి వ్యక్తిత్వం రూపంలో వరిచయం చేయబడవచ్చు.

మొత్తానికి నెల్లూరులో పోటీ త్రిముఖమా చతుర్ముఖమా అనేది నామినేషన్ల ఉపసంహరణ వరకు వేచిచూడవలసిందే!

మునిసిపాలిటీపై 16 తేది దర్యాప్తు

నెల్లూరు మునిసిపాలిటీలో పాలనాపరంగా జరిగిన అవకతవకలు, ధనదుర్వినియోగాలపై దర్యాప్తుజరిపేందుకు మునిసిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ నాగేశ్వరరావు 16 తేది నెల్లూరు వస్తున్నారు. 18 తేదివరకు ఇక్కడేవుండి విచారణ జరుపుతారు. అవకతవకలపై పట్టణ్యానికి ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు శ్రీ కె.వి. రాఘవరెడ్డి, శ్రీ రాష్ట్ర సరసింహారావు, శ్రీమతి చక్రధరమ్మలకు సాక్ష్యం చెప్పవలసిందిగా కోరుతూ నోటీసులు జారీచేశారు.

అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠాపన వాయిదా

మునిసిపల్ రాజకీయాలతో మాత్రుకు అంబేద్కర్ విగ్రహం తొలి బలిఅయింది. వి.ఆర్. కాలేజి ముందు నెలకొల్పనున్న ఈ విగ్రహాన్ని 14 తేది, జయంతి సందర్భంగా ఆవిష్కరించడానికి చైర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి ప్రయత్నం చేశారు. అయితే ఆయన వర్గంలోని ప్రధాన కౌన్సిలర్ శ్రీ సుందరబాషా, వైస్ ఛైర్మన్ శ్రీ పుట్టా బలరామరెడ్డితోసహా పలువురు కౌన్సిలర్లు దీన్ని వ్యతిరేకించడంతోపాటు, ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిచేత మాత్రమే ఆవిష్కరణోత్సవం జరిపించాలని డిమాండ్‌చేస్తూ మునిసిపల్ కౌన్సిల్ రిక్విజిషన్ సమావేశానికి నోటీసు సిద్ధం చేశారు. ఒకవైపు దర్యాప్తు గొడవతోనే సతమతమవుతున్న రమేష్‌రెడ్డి, తక్షణం విగ్రహ ఆవిష్కరణ వాయిదావేస్తున్నట్లు ప్రకటించి కౌన్సిలర్లను శాంతింపజేశారు. జనార్దనరెడ్డి నెల్లూరువచ్చినప్పుడు ఆ శుభ కార్యం జరుగుతుంది.

చదలవాడ ఖండన

నాయుడుపేట మండలాధ్యక్షుడు, రాష్ట్ర పిసిసి ప్రధానకార్యదర్శి శ్రీ చదలవాడ కృష్ణమూర్తి, నాయుడుపేట ఈనాడు విలేఖరిపై దౌర్జన్యం చేయబోయాడన్న వార్త పత్రికల్లో సంచలనం కల్గించింది. నె.జి. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఈ సమాచారం అందగానే కృష్ణమూర్తికి సంబంధించిన వార్తలేవీ ప్రకటించకూడదని తీర్మానం చేసింది. అయితే కృష్ణమూర్తిగారు, తానెవరిమీదా దౌర్జన్యం చేయలేదని చెప్తున్నారు. స్థానిక సొసైటీ అధ్యక్షుడు లక్షా 50 వేల రూపాయల సహకార ధనం స్వాహా చేస్తే, దానిని ఖండిస్తూ తాను 4 సార్లు పత్రికా ప్రకటనలు పంపానని, అయితే ఈనాడు విలేఖరి ఎప్పటికప్పుడు ఆ ప్రకటనలను ఆ సొసైటీ స్వాహాస్వామి చేతికిచ్చి వార్త రాకుండా చేశాడని, ఇది న్యాయంగావుందా అని మాత్రమే తాను అడిగానని కృష్ణమూర్తి వివరణ.

వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ దీనిపై సమగ్ర విచారణ జరపవలసి వుంది.

వడగండ్ల వాన

వాతావరణ ప్రాంతీయ కేంద్రం తెలియచేసిన 6, 7 తేదీలలో జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో కురిసిన వడగండ్లవాన ఈ సామెతను అక్షరాలా రుజువుచేసింది. వింజమూరు, కాలాయపల్లి, వెంకటగిరి, రాపూరు, ఉదయగిరి ప్రాంతాలలో రెండు రాత్రి వుయ్యాల్లోంచి ఆకాశంనుండి రాళ్ళవర్షం కురిసినట్లుగా వడగండ్లుపడ్డాయి. వింజమూరు దగ్గరైతే రోడ్లలో ట్రాఫిక్ కూడా నిల్చిపోయింది. దాదాపు 10 కోట్ల రూపాయల పంటనష్టం జరిగివుంటుందని అంచనా.

బిజెపి వింత వైఖరి

నెల్లూరు ట్రంకురోడ్డులో అంబేద్కర్, గాంధీవిగ్రహాల ఎదురుగా బిజెపి జెండాలు నాటారు. నడిరోడ్లో గుంటలు త్రవ్వి, చవక కర్రపాతి, జెండా తగిలించివేశారు. అది రోడ్డని అక్కడ వాహనాలు తిరగాల్సి వుందన్న స్పృహే వారిలో వున్నట్లులేదు. నడిరోడ్లో జెండాలుపాతే అధికారం వీరికి ఎవరిచ్చారు? ఇదేనా బిజెపి ప్రబోధించే "సంస్కృతి".

పొడిగింపు

జిల్లా పాలకవర్గ పత్రికాధిపతుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జెజవాడ సురేష్‌రెడ్డి పదవి కాలం ఆరు మాసాలపాటు పొడిగింపబడిందట. "స్థానబలిమిగాని"...

మరణం

అర్థశతాబ్దంపైగా న్యాయవాద వృత్తిలో వుండిన విశాలహృదయుడు, గౌరవపాత్రుడు శ్రీ వి.సి. నారాయణరావు (86) 7 తేది కాలధర్మం చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు వున్నారు. డాక్టర్ రాధ ఆయన కుమార్తెలలో ఒకరు. కుమారులు, కుమార్తెలు అల్లుళ్ళు అందరూ వున్నత విద్యావంతులు.

1986 లో నెల్లూరుకు విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పడినప్పుడు, ఇంటికి కనెక్షన్ తీసుకున్న తొలివ్యక్తి నారాయణరావుగారట. ఆయన చేతిమంత్రగాడు కాదు; మాట్లాడుతూనే మంత్రించేవాడు; క్షణంలో తగ్గిపోయేది.

నారాయణరావుగారి కుటుంబానికి మా సానుభూతి

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	19.5 అ.
సర్వేపల్లి ..	11.2 అ.
నెల్లూరు చెరువు	14.6 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672 (పాతవి)	2600.00
.. (క్రొత్తవి)	1880.00
బి. ఆర్. 64	1900.00
.. 20	1800.00
సున్నాలు	1650.00
మొక్కజొన్నలు (పాతవి 70కి)	420.00
.. (క్రొత్తవి)	280.00
పెసలు (100 కి) రూ. 680 నుండి 645	
మినుములు	760.00
వేరుశనగకాయ (100కి) 880నుండి 850	

M/s. నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్
16/1147, గాంధీనగర్, నెల్లూరు-524 001

శ్రీ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డిగారు S/o. Malakonda Reddy Bus Owner ప్రస్తుతము నెల్లూరు టౌన్, మూలపేట కాపురస్తుడు నెల్లూరు, కోదండనగర్‌లోని ప్లాటుకు సంబంధించిన రైటర్ డీడ్ Doc నం. 2406 తేది 25-7-1978) ను రాలాకాలముగా మావద్ద హైపాతికేషన్ చేసి హైర్‌పర్చేస్ అగ్రిమెంట్లను సెక్యూరిటీగా ఋణముతీసుకొని మార్టిగేజ్ చేయడమైనది. ఇటీవలకాలంలో అనగా ఒకనెల క్రితము షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు పందిళ్లపల్లి సుబ్బారెడ్డిగారు అన్యాక్రాంతము చేసినట్లు మాకు తెలిసినది. పై షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేసియున్న అది చెల్లదని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము. ఉత్తరోత్తరా పై ఆస్తిని అన్యాక్రాంతము చేసినను, లేదా ఎవరైనా కొనుగోలు చేసినను, మేము ప్రతిను హక్కుదారులము. కావున అవి అన్నియు మా హక్కులకు లోబడి యుండునని, చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

వివరాలు మావద్దకుండి   కె. వి. రెడ్డి, మేనేజింగ్ పార్ట్నర్

సులభవాయిదాల సౌకర్యము కలదు.

ONIDA/BUSH
TV/VCR
PHILCO Refrizerators
Maharaja Wash Aid
&
House hold Furnitures
Phone : 24024



ONIDA 21
Neighbours envy Owners pride

ఇన్నోవేషన్స్-నెల్లూరు
వినాయకి హాలు ఎదురు లైనులో
ట్రంకురోడ్డు - నెల్లూరు

దేశానికంతా 'మంజు' రుచులను చూపించి
తిరిగి 'సింహపురి' వెంచేసిన
మంజు కృష్ణారెడ్డిగారి
ఆధ్వర్యంలో ప్రారంభమైన

న్యూ మంజు హోటల్

వెజ్ అండ్ నాన్‌వెజ్ (ఎ.సి.)

శ్రీ మా శుభాకాంక్షలు

కృష్ణారెడ్డి కుమారుడు శ్రీధర్‌రెడ్డి

భాగస్తులు: శ్రీ రవీంద్రరెడ్డి పి. బాలకృష్ణారెడ్డిగార్లకు శుభాశీస్సులు

చిపుకుల గోపి — బెంగుళూరు
చెలికం శంకరరెడ్డి — వెంకటగిరి
కె. దేవప్రసాద్ — లెక్చరర్, పాలిటెక్నిక్, నెల్లూరు
ఎన్. వి. రమణారెడ్డి — డి. డి. మార్కెటింగ్

నేటి మీ చక్కని నిర్ణయం   మీ చిన్నారుల భవిష్యత్తుకు సోపానం

మైథిలి ఇంగ్లీష్ మీడియం స్కూల్

(ఏ యూనిట్ ఆఫ్ మైథిలి ఎడ్యుకేషనల్ సొసైటీ)

27/603 చంద్రమౌళీనగర్ నిప్పోఎదురూగా నెల్లూరు - 524004

ప్రారంభం 19-4-91 తేది

LKG నుండి III క్లాస్ వరకు

19-4-91 నుండి అడ్మిషన్లు ప్రారంభం


నెల్లూరు టౌన్ అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం హాస్టలు వసతి కలదు.

మైథిలి మనోహర్ రెడ్డి
కరెస్పాండెంట్

10-4-1991 తేది మా షో రూమ్
శుభప్రారంభోత్సవానికి విచ్చేసి
శుభాకాంక్షలందజేసిన వారలందరికీ
మా అభివందనములు

ప్రారంభ
కొనుక
బంపర్ డిస్కౌంట్
10-4-91 నుండి
16-4-91 వరకు

ALLWYN SHOW ROOM




షోరూం ప్రారంభకులు
శ్రీ C.R.K. రెడ్డిగారు
జనరల్ మేనేజరు
హైదరాబాద్ అల్విన్ (ప్రై) లిమిటెడ్

ఎస్ ఎర్నేజర్
శ్రీ కె.బి.సంజీవరావు
టౌన్ బ్రాంచ్ మేనేజర్
యస్.బి.ఐ., నెల్లూరు.

HAND OVER BY:
శ్రీ జి.వి.రెడ్డి
రీజినల్ మేనేజర్,
హైదరాబాద్ అల్విన్ (ప్రై)
లిమిటెడ్







ALLWYN SHOW ROOM
FRANCHISE

RETA

పద్మావతి ఎంటర్‌ప్రైజెస్ R.T.C బస్‌స్టాండు వద్ద నెల్లూరు.

WITH BEST COMPLIMENTS FROM

మారుతి ఆటో సర్వీస్ స్టేషన్
16/796, శంకర అగ్రహారము,
నెల్లూరు. ఫోన్: 28501.

మారుతి ఏజెన్సీస్
16/796, శంకర అగ్రహారము,
నెల్లూరు. ఫోన్: 28501.

కంప్యూటర్ జనరేషన్
పత్రేబాన్‌పేట, నెల్లూరు ఫోన్: 24244

రజతోత్సవ సంవత్సరంలో బాలు చేదు అనుభవాలు

గాయకుడుగా ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యానికి ఇది రజతోత్సవం. గిన్నీస్ బుక్ లోకి ఎక్కాడు. నటుడుగానూ రాణించాడు. ఐతే అతని సినీ జీవితంలో రెండు చేదు అనుభవాలున్నాయి. అతనికి గొంతులో కేన్సర్ వచ్చిందని ఎవరో గిట్టనివాళ్ళు పుకార్లు పుట్టించడం; 'చరిత్రహీనులు, కెప్టెన్ కృష్ణ' అనే రెండు చిత్రాల ఫైనాన్స్ విషయంలో బాలు పూచీపడ్డాడు. ఆ నిర్మాతలు మోసం చేయడంతో ఆ చిత్రం కోసం వాళ్ళు చేసిన అప్పు తీర్చడానికి బాలుకి వాయిదాల సంపాదన సరిపోయింది.

మాధవి, తదితర తారలపై అభియోగం

న్యూయార్క్ లోని ఒక వ్యక్తి ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పాల్గొని విశేషంగా డబ్బుగడించారన్న ఆరోపణపై మాధవి, అనితా రాజ్, సోనుదాలియా, అదిత్య పంచోలి, ఇతరులపై ... అభియోగాలు నమోదు చేశారు ... [illegible]

హీరో కాస్ట్యూమ్స్ చోరీ

కాట్రగడ్డ ప్రసాద్ నిర్మించే "పెద్దింటల్లుడు" చిత్రం షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుండగా ఓ దుర్ఘటన. ఒకరోజు రాత్రి పదిగంటలవరకు షూటింగ్ జరిగింది. హీరో సుమన్ ధరించే రకరకాల దుస్తులను ఒక గదిలోవుంచి తాళంవేశారు. మర్నాడు ఉదయం మళ్ళీ షూటింగ్ వుంది. అంతేత, ఆ గదికివెళ్తే, తాళం పగుల గొట్టబడి వుంది. దుస్తులన్నీ మాయం!

మద్రాసు సినిమావార్తలు

వాటితో కొన్ని సన్నివేశాలతో సుమన్ తీసుకున్న కంటిన్యుటీ డ్రెస్సులు. అంచేత, గత్యంతరంలేక షూటింగు రద్దుచేసి, స్టిల్స్ సాయంతో అలాంటి దుస్తులనే మద్రాసు నుంచి తరిపించి, తెప్పించి కుట్టించేసరికి నిర్మాతకు అయిన ఖర్చు పైగా నష్టం... అంతో ఇంతో కూడా. హైదరాబాద్ లో షూటింగులు జరుపుకుంటే ఇలా ఎన్నో వ్యయప్రయాసలు సిద్ధపడాలి. అని వాపోయారు నిర్మాత.

విమానాశ్రయంలో చుంబనం

లండన్ నుండివచ్చే ఆంగ్లేయ ప్రేమికుని కోసం రాధిక మద్రాసు విమానాశ్రయంలో ఎదురుచూస్తూవుంది. ప్రత్యేక విమానంలో అతను రానేవచ్చాడు. రాధిక అతను చూడగానే అమాంతంగా వాటేసుకుని చుంబించారు. ఆ దృశ్యానికి విమానాశ్రయంలోనివారు నిర్ఘాంతపోయారు. విదేశాలలో బహిరంగ చుంబనం వింతేమీకాదు. తల్లి తారను పెళ్ళాడినా, రాధిక భారతీయస్త్రీయే. మన దేశంలో తారతవనిత లాపొట్టి తిండకపోతే సంస్కారహీనురాలని పించుకుంటుంది.


కూతురిపై తల్లి కినుక

లక్ష్మీ తన్నతనే స్వీయదర్శకత్వంలో ఒక తమిళచిత్రాన్ని నిర్మించనున్నది. అందులో నాయికగా పరిచయంచేయడానికి కొత్తయువతులను ఎందర్నో చూసింది. ఎవరినీ ఆమె నచ్చలేదు. తననుంచి విడిపోయిన కూతురు ఐశ్వర్యను తలదన్ని, ఆమె మార్కెట్ ను పడగొట్టే యువతి కోసం లక్ష్మి కంచుకాగడాపట్టి వెతుకుతోందట. లక్ష్మి ప్రయత్నం నెరవేరుతుందా? ఏదయినా కూతురేకదా? కన్నకూతురిపై ఈ కక్షసాధింపు ఎందుకో?

ఎం. ఎస్. రెడ్డి చిత్రంలో మంత్రి కుమారుడు

ఎం. ఎస్. రెడ్డి సమర్పణలో ఆయన తనయుడు ఎం. శ్యాంప్రసాద్ రెడ్డి నిర్మించే ఇంకా నామకరణంజరగని చిత్రంలో రాజశేఖర్ సరసన అమల తొలిసారిగా నటిస్తూంది. రెండో షెడ్యూల్ మార్చి 21 నుంచి నెలపైరోజులపాటు జరుగుతుంది. ఏప్రెల్ లో పాటలు చిత్రీకరిస్తారు. మంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డి పుత్రుడు పవన్ కుమార్ రెడ్డి హీరో తమ్ముడుగా నటిస్తున్నారు. ఇగ్గపై ఇటీవలే కొన్ని సన్నివేశాలు బంజారాహిల్స్ లోని ఉండేల మాలకొండారెడ్డి భవంతిలో చిత్రీకరించబడ్డాయి. ఈ చిత్రానికి పాటలు: వెన్నెలకంటి. దర్శకత్వం: కె. ఎస్. రవి.

— తరువాత 9 పేజీలో



ప్రేమ పంజరంలో హరీష్, మధుబాల

అక్కినేనీ!

[1990 వ సంవత్సరానికి 'దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు' అందుకొని తెలుగు నేలకు ప్రతిష్ఠను తెచ్చిపెట్టిన అక్కినేని నాగేశ్వరరావుకు అభినందనలతో]



❖ "రసిక్" ❖

కృష్ణాతీరాన, గుడివాడ ప్రాంతాన
కృషీవలుల ఇంట పుట్టి పెరిగిన నీకు
నీ కృషియే నీ గుడి కాగా
నీ బ్రతుకే నీ బడి కాగా
గత ఏబదేండ్లుగా నీవు సల్పిన పూజలు
గడించిన అనుభవాలు, నేర్పిన పాఠాలు
ఆంధ్ర చలన చిత్ర కళారంగానికి
ఆ మాటకువస్తే, భారతీయకళామతల్లికి
నేకన్పిస్తున్నాయి చూడు మన సీతాకాలాలు
దేశం వాడవాడలా తెనుగువాకిపేరు మ్రోగుతోందియూడు.

• • •

'కష్టేఫలే' అన్న 'బంగారు సూత్రాన్ని' ధరించి
కృషికుల యింట పుట్టినందుకు గుర్తుగా
'కృషితో నాస్తి దుర్భిక్షమ్' అన్నమంత్రాన్ని జపిస్తూ
నీవెంచుకున్న చలనచిత్ర కళాక్షేత్రంలో
నీవెన్నుకొన్న నటనా ప్రక్రియలో
దశాబ్దాల తరబడి వివిధ కథానాయక పాత్రలను
ధరిస్తూ మురిపించావు ప్రేక్షక జన సందోహాలను
"ఆంధ్ర-అన్నపూర్ణ అన్నదాతల క్షేత్రాలలోనేగాదు, కళాక్షేత్రంలోనూ"
అని అఖిల భారతాన నీ ఒప్పించావు, మెప్పించావు.

• • •

ఏమీ తెలియని పసివానిగా నాడు తెరకెక్కిన 'బాలరాజు'వు నీవు
ఎన్నోతెలుసుకొని నిశ్చయముకు సిద్ధపడుతున్న "సీతారామయ్యవు" నేడు
నిన్ను రాష్ట్రపతి అత్యుత్తమపురస్కారం సత్కరించబోతున్నారని విని
నీసాటి నటీనటులూ, నీ దర్శక నిర్మాతలూ
చిత్రసీమలో నీకు వెన్నెముకగా నిలిచిన నీ ఇల్లాలూ
నీకు తరతరాల కుటుంబమూ అతిసహజం అనుకొంటే
ఇలాచూడు, ఈ రాష్ట్రంలో ప్రతిపట్నంలో ప్రతిపల్లెలో
దారినపోయే ప్రతి తెనుగువాడి చొక్కా కాలరు
ఎలా ఎగురుతోందో గాలియంటూ ఏమీ లేకుండానే.

• • •

అక్కినేనీ! నీ జీవితం ద్వారా
అద్భుతమైన పాఠాన్ని నేర్పావు జగత్తుకు
'ఎంచుకొన్న ఏ క్షేత్రంలోనయినా
పండించవచ్చు బంగారు పంటలు
నింపవచ్చు కీర్తి గంపలు గంపలు'

నాగార్జున అమల రైలు ప్రయాణం

మద్రాసులోని తన ఆస్తి పాస్తులను అమల పేరయిరి, హైదరాబాద్ లో స్థిరపడాలని చూస్తున్నట్లుంది. నాగార్జున-అమల చట్టపూర్వకంగా దంపతులవడానికి ఇంకా రెండునెలల వ్యవధి ఉందని అమల ఫ్రెండ్స్ చెప్పుకుంటున్నారు. ఊటీకివెళ్ళే మేట్టుపాళ్యం ఎక్స్ ప్రెస్ లో మార్చి 3వ వారంలో నాగార్జున (వయసు 38), అమల (వయసు 23) ప్రేమతో ఒక కూపే బుక్ చేయబడింది. ట్రెయిన్ బయలుదేరడానికి రెండు నిమిషాలు ఉండగా ఇద్దరూ హడావిడిగావచ్చి ఎ. సి. కంపార్ట్ మెంట్ లోకి ఎక్కారు. వీరిలాగే కాబట్ రాజశేఖర్, జీవిత ఇంకా శాస్త్రపూర్వకంగా దంపతులవకపోయినా 'కుపే'లోనే ప్రయాణాలు చేస్తున్నారు, సుఖీభవ!

సున్నితశృంగారరసకావ్యం : ప్రార్థన

మనసులేని మాటకు విలువుండదు. మమతలేని మనసుకు జీవముండదు. మానవత్వం లేని మనిషికి దయవుండదు పేదతో మలచబడ్డ ఒక తండ్రి నిర్దాక్షిణ్యానికి గురైన ఒక పసిపాపను ఆధారంచేసుకొని "ప్రార్థన" చిత్రం ప్రేక్షకుల ముందు నిలిచింది. ఒక్క టైటిల్సు సెంటిమెంటుతోనే ప్రేక్షకులను ఆకట్టుకోలేమనుకున్నాడేమో దర్శకుడు కె. విజయభాస్కర్ దీన్ని మించిన మోతాదుల్లో హైటెన్షన్ శృంగారం జోడించాడు.

ఈ చిత్రంలో బాబీ అనే హీరోగా నటించిన సురేష్, యాక్షన్ హీరోగానూ తక్కువగా నిరూపించుకునేందుకు ఈ చిత్రం బాగా ఉపయోగపడింది. యాక్షన్ హీరోగా సురేష్ ఫైట్సులోనూ మెరుగనిపించాడు. మామూలుగా యాక్షన్ చిత్రాలు వుండి కుర్రవేగం దర్శకుడు ఈ చిత్రంలో చూపి వుంటే ఇంకా బిగువుగావుండేది.

ఇక శృంగారం విషయానికొస్తే లలిత అనే హీరోయిన్ గా నటించిన కొత్తనటి అంజలి అతిసున్నితమైన శృంగారం ఒలకబోసి ప్రేక్షకులను రంజింపజేసింది. అలాగని ఆమె అర్ధనగ్నంగా దర్శనమివ్వటంలాంటి అసభ్యతలు పాటించలేదు.

చిత్ర సమీక్ష
గిద్దలూరు గోపాలరావు

ఆమె ఈచిత్రానికి ఒక ప్రత్యేక ఆకర్షణ ఆమె కనిపించిన దృశ్యాలన్నిటిలో శృంగారం కొత్త ప్రాణం పోసుకుంది. హీరో, హీరోయిన్లు ఒక్కసారి కౌగిలించుకోలేదు అసలు హీరో, హీరోయిన్లు, ఏదో ఆవేశంలో ఒక సన్నివేశంలో ముద్దాడటం, మరో అవకాశంలో ఇద్దరూ చేతిలో చెయ్యివేసుకోవటం తప్ప మరెక్కడా ఒకరినొకరు తాకనైనా తాకరు. అలా వారిద్దరూ, కోమలమైన చెలిమితో, సొగసులతో, సువాసనలతో, శృంగార దృశ్యాలను, ప్రేక్షకుల ఆనందానికి విడిచిపెట్టారు ముఖ్యంగా "ఎదపట్టింటను మెట్టిందాక మధురధ". సీతారామశాస్త్రి వ్రాసిన ఈ పాట చిత్రీకరణలో అంజలి, సురేష్ ల సున్నితమైన నటన, భావప్రకటనలు మన్మధుని శృంగారశాస్త్రానికి తాత్పర్యంచెప్పాయి. హీరోయిన్ను కేవలం అర్ధనగ్న ప్రదర్శనంకే ఉపయోగించుకునే వాతావరణలో దర్శకుడు విజయభాస్కర్ ఈ చిత్రంలోని హీరోయిన్ను అందుకు భిన్నంగా ఉపయోగించుకొని హీరోయిన్ ప్రతిష్ఠను కాపాడాడు.

హైస్కూల్ శృంగారమూపోగా ఇక టైటిల్సు సెంటిమెంటు మిగిలివుంది. ఈ టైటిల్సు సెంటిమెంటును గూర్చి చెప్పదలచినప్పుడు చిత్రానికి సంబంధించిన కథ చెప్పవలసి వస్తుంది కథ, మాటలు, స్క్రీన్ ప్లే

— తరువాత 9 పేజీలో

ONIDA CTV/VCR
SOLIDAIRE
CTV/ B & W TV
BUSH
CTV/B &W TV
Authorised Dealers :
Sales & Service
Phone : 25994



SRIDEVI AGENCIES
Near Corporation Bank,
Trunk Road, Nellore 524 001

ప్రభుత్వోద్యోగులకు సులభ వాయిదాల పద్ధతిపై ఏర్పాటు చేయబడును.

శివారెడ్డి పద్యాలు

ఎవరు నెగ్గుతారు?
ఎవరు నెగ్గుతారు ఎవరోడిపోతారు?
నాకేమితెలుసు, నవ్వులాడు
రవికి తెలియనట్టి రాష్ట్రాల గోప్యాలు
అన్ని కవికితెలుసునని ప్రతీతి.

అడిగినిక్కచ్చేదు అడింది అద్దింది
ప్రజలు ఎగిపోర్తి ప్రగతికాప్త
ముక్కచెక్కలోర్తి, మొదలేమోసమ్మ
సెలిత నాయకులకు చెప్పలేరాదు!

కాంగిరేసుపార్టి కాంగ్రేసుపార్టీకి
బద్ధశత్రువంట బయట యింట
అంటిన పోయినవాడు అంటుంటే వింటూంద
కొంత కొంత నిజము ఎంతవరకొ

ఇండియాలో యిప్పటి ప్రజాస్వామ్యము,
పనికిరాదు రాష్ట్రపతిపాల్న
అవసరము జరాదు అని నేనుపలుమారు
నొక్కినొక్కి సెప్ప తప్పా, వాప్పా

పుట్టినోడు, యింత పుట్టలొస్త్యేవాడు
లా ప్రధానమంత్రి కాదలిస్తె,
చిరమిరివృద్ధి కొలవ చెయ్యాలనుకుంటే
కాదనేది ఎవరు కావాలంటె!

ఆ కాళిగాని ఆయ్యేది పోయ్యేది
ఏమిలేదు మంతో ఏమిగాదు
కాంగిరేసు గెలువకాయమ్మ, రాజీవ
ప్రైమినిష్టరి తమనె వస్తు రాన్సు.

తవిని వస్నుగూడ కాంగ్రెస్‌పార్టీలో
చేర్చుకోండి, సేవ చేయకపోయిన
మైన(కింతచేసి) పర్యాలు వ్రాస్తు ట
వృద్ధజంటువాన్ని, ఓట్లుగోల్డు.

విశ్రాంతి
పెట్టు చెబ్బరిండి యీమధ్య తమకంచు
వార్తాపత్రికల్లో వస్తె చదివ
తస్తుడీసుకోండి తెన్నాళ్ళు తిరగొద్దు
మందుదింతలందు ముఖ్యమంత్రివర్య!

అన్నిరకాల మందులు, వెటరి
నరి, కాస్మోటిక్స్, సరస
మైన ధరలకు లభించును.
విచ్చేయండి !

వివేకా మెడికల్స్

పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్: 27691 రెసి: 24361

విజయవాడ 2వ అదనపు
జిల్లా మునసబు కోర్టులో
(A2) O. S No 888/90
Between:
లొవ్వన చిట్ ఫండ్ కంపెనీ -వాది
మరియు
ఆ దాలత్తిన అబ్రహాం వరప్రసాద్
వగైరా -ప్రతివాదులు
4వ ప్రతివాది పులిదిండి పుల్లయ్య
S/O పిరలక్రుడు
APSFC విజయవాడ
విజయవాడ DMC గార్కి

చిట్ బాకీ రాబట్టుకొనే నిమిత్తంవాది దాఖలు చేయించిన పైనంబరు దావాలో మీకు నోటీసు నిమిత్తం దావా 28-4-91 తేదీకి వాయిదా అయివున్నది. కాబట్టిమీ ను 28-4-91 తేదీ వాయిదా ఉ॥ 10-30 గంటలకు పై కోర్టులో స్వయంగాగాని అడ్వకేటుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొననియెడల పైనంబరు దావా మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-గొట్టిపెట్టి మురళీమోహన్
వాది తరఫు న్యాయవాది

పినాకినీతీరం

(2వ పేజీ తరువ)

మంత్రిగా వుండగా ఆమె ఆ నియోజక వర్గంతో తిరగలేదు; ఆ హో కా అవసరం కూడా కలిగివుంటదు. కాని ముఖ్యమంత్రి అయినతర్వాత జిల్లాకు రావడానికే ఆయనకు వ్యవధి చిక్కడంలేదు; సమస్యల సవాళ్ళమధ్య ముఖ్యమంత్రి అయిన జనార్దనరెడ్డికి పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు పిడుగులాగా నెత్తినబడ్డాయి. అవి ఇవి కలిసేటప్పటికి వూపిరిసలుపలేని పని. మోయలేనిబరువు అయింది. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో తాను స్వయంగా పోలేని, ఎక్కువకాలాన్ని వినియోగించలేనిపరిస్థితుల్లోఅప్రజలను కలుసుకోడానికి, వారిసమస్యలు వినడానికి, ముఖ్యమంత్రి తనసొంత నియోజకవర్గాన్ని విస్మరించాడనే అపవాదుకు గురికాకుండడానికి తన సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మిని జనార్దనరెడ్డి పంపివుంటాడేమోననుకుంటాను. ఆమె పర్యటిస్తే తాను పర్యటించినట్లుగా తన నియోజకవర్గ ప్రజలు భావిస్తారని ఆయన అభిప్రాయపడి వుంటాడేమో? ఆమె వెంకటగిరి నియోజకవర్గం దాటి బయట అడుగు పెట్టడంలేదు; అధికార కార్యక్రమాల్లో పాల్గొనడంలేదు; అధికార్లకు ఆదేశాలు జారీ చేయడంలేదు; ముఖ్యమంత్రి సతీమణిననే భేషజాన్ని చూపడం లేదు; ఎవర్నీ బెదరించడం లేదు.

అటువంటప్పుడు ఆమె పర్యటనను ఒక రాజకీయ సమస్యగా చేయడం ఎంతవరకు భావ్యంగా వుంటుంది? ఆమె రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నదనుటకు దాఖలా దొరికేతప్ప అమెను పత్రికలకు లాగడం రాజకీయదురుద్దేశ్యంతో చేసే పనికాదా? కాంగ్రెస్ నాయకుల్లో జనార్దనరెడ్డికి ప్రత్యేకంగావున్న మంచి పేరు ఏనాడూ ఆయన తన కుటుంబీకులెవర్నీ రాజ్యాంగేతరశక్తులుగా వ్యవహరించడానికి అవకాశమివ్వకుండడమే. మొన్న జనార్దనరెడ్డి తన జన్మదిన దువారిన్నా హైదరాబాద్‌లో ..మనము ఎప్పుడూ ఎన్నోవేలకు చూస్తుంటాం; నాకు తెలియకుండా ఎందులోనూ జోక్యం పెట్టుకోవద్దు అని హెచ్చరించానని వినవచ్చింది. అటువంటి జనార్దనరెడ్డి ఈ విషయంలో మాత్రం పొరబడతాడని అనుకోగలమా?

సంగుడు

(4 పేజీ తరువ)

సిబ్బంది, కాంట్రాక్టర్లు తిని, జీర్ణం చేసుకొన్న మొత్తం ఎంతవుంటుందో ఎవరైనా పరిశోధన చేయగల్గితే, ఎన్నికోట్ల రూపాయలు తేలుతుందో చెప్పలేము. జిల్లా మొత్తంమీద పిడబ్ల్యుడి, ఆర్ అండ్ బి, కమర్షియల్ టాక్సెస్, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ వగైరా శాఖలన్నింటిలో ప్రభుత్వఖజానా నుంచి జారిపోయే ధనాన్ని ఒక్క ఏడాదిపాటు నిల్వగల్గితే, ఏడాదికొక సోమశిల రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి పోతుందేమోనన్పిస్తుంది.

నెల్లూరు పిడబ్ల్యుడిలోఇప్పుడు బయట పడిన గోల్మాల్ వ్యవహారమంతా డాటా వంపకంలో అధికారుల మధ్య వచ్చిన పేచీల ఫలితమే. ఇప్పి డివిజన్‌లో పని చేసే ఒక రాజకీయ పలుకుబడి కల్గిన అధికారికి, నెల్లూరులోని మరికొందరు ఇంజనీర్లకు పంపకాల్లో తగాదా వచ్చి మొత్తం బయట పెట్టుకున్నారు. ఆ తగవే రాకుంటే లక్షలాది రూపాయలు గుట్టు చప్పుడు కాకుండా గుటకాయస్వాహా అయిపోయేవి.

ముఖ్యమంత్రిగారు తన ప్రతిష్ట, తన ప్రభుత్వం పరువు కాపాడుకోవడానికైనా నెల్లూరులో ఏళ్ళ తరబడి తిష్టవేసివున్న ఇంజనీర్లు, అధికార్లు, ఇతర సిబ్బంది నంతటినీ నెల్లూరునుంచి తరలించి వేయకూడదా? ఒకటికి నాలుగుసార్లు సస్పెండైనవారు, ఎసిబి కేసుల్లో చిక్కుకున్నవారు, పబ్లిక్‌గా లంచాలు తినేవారు బాధ్యతయుత స్థానాలలో కొనసాగడం, వారిని కొనసాగనివ్వడం ఎవరికి క్షేమం? ★

పంచాంగం

తమిళ ఉగాది

14 తేది ఆదివారము తమిళ సంవత్సరాది

అధికవైశాఖము

15 తేది సోమవారము నుండి అధిక వైశాఖమాస ప్రారంభము. శుభకార్యములు చేయకూడదు.

ఏప్రెల్ నెల తిథులు

చైత్రబహుళ
18 శని చతుర్దశి రా 2-10 గం వ.
14 ఆది అమావాస్య ,, 1-00 ,,
అధికవైశాఖము
15 సోమ పాడ్యమి ,, 11-45 ,,
16 మంగళ విదియ ,, 9-50 ,,
17 బుధ తదియ ,, 7-52 ,,
18 గురు చతుర్థి సా. 5-40 ,,
19 శుక్ర పంచమి ,, 3-10 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రూ. 75-00
ఆరునెలలకు రూ. 40-00
విడి ప్రతి రూ. 1-50

జిల్లా జనాభా 24 లక్షలు

1991 మార్చిలోపూర్తి అయిన లెక్కల ప్రకారం నెల్లూరు జిల్లా జనాభా 38,89,765. గత పదేళ్ళలో జిల్లా జనసంఖ్య 3,74 886 పెరిగింది. 1981 జనాభా పోల్చితే 1991 జనాభా 15 లక్షలు పెరిగింది. అప్పుడు కందుకూరు డివిజన్‌లోని నాలుగు తాలూకాలు మన జిల్లాలో చేరివుండినాయి ఇప్పుడు ఆ డివిజన్ ప్రకాశం జిల్లాకు బదిలీఅయింది.

1991 జనాభాలో పురుషులు 12,06,603 కాగా, స్త్రీలు 11,88,168

ఈ సంవత్సరం లెక్కల ప్రకారం నెల్లూరు టవున్ జనాభా 3.16 445; కావలి 65,804; గూడూరు 55,962.

జిల్లాలోని 46 మండలాంలో అత్యధిక జనసంఖ్య కలిగింది నెల్లూరు (75,922); అతి తక్కువ జనాభా వున్నది సీతారామపురం (21,952).

పురుషులకంటే స్త్రీలు అధికంగావున్న మండలాలివి:సీతారామపురం,కొండాపురం వరికుంటపాడు లోగోలు వింజమూరు, మర్రిపాడు, అనంతసాగరం, మనుబోలు గూడూరు మునిసిపాలిటీ, కోవూరు పంచాయితి పైన పేర్కొన్న మండలాలలో స్త్రీ జనాభా ఎక్కువైతే మహిళల ఆధిక్యత లేగావున్న మండలాలు మూడేమూడు!

మండలాలవారీగా జనాభా వివరం దిగువయిస్తున్నాము. వివిధ మండలాలకు సంబంధించిన అక్షరాస్యతా వివరాలు వచ్చేవారం.

మండలం	పురుషులు	స్త్రీలు	మొత్తం జనాభా
సీతారామపురం	10970	10982	21952
వరికుంటపాడు	12755	18888	26688
కొండాపురం	17608	18446	36054
జలదంకి	19908	19683	39591
కావలి	26651	26286	52937
బోగోలు	19059	19200	38259
కలిగిరి	20205	19784	39989
వింజమూరు	16775	15967	31742
దుత్తలూరు	12117	11989	24106
ఉదయగిరి	15625	15276	30901
మర్రిపాడు	18884	18742	37076
ఆత్మకూరు	27127	26418	53546
అనుమసముద్రంపేట	15441	15188	30629
చగదర్తి	17765	17483	35248
అల్లూరు	25412	24958	50370
విడవలూరు	21632	21115	42747
కొడవలూరు	21430	21274	42704
బుచ్చిరెడ్డిపాళెం	31571	30951	62522
సంగం	19214	19063	38277
చేజర్ల	16019	15739	31758
అనంతసాగరం	19499	19744	39243
కలువాయ	20747	20317	41064
రాపూరు	21644	20856	42500
పొదలకూరు	28370	27540	55910
నెల్లూరు	38575	37347	75922
కోవూరు	19652	19370	38922
ఇందుకూరుపేట	27690	26848	52438
తోటపల్లి గూడూరు	28143	22826	45969
ముత్తుకూరు	21801	21392	43193
వెంకటాచలం	24676	23972	48648
మనుబోలు	16544	16549	33098
గూడూరు	23383	22485	45868
సైదాపురం	20938	20708	41646
డక్కిలి	18336	17121	35357
వెంకటగిరి	17877	16713	34590
బాలాయపల్లి	15854	15304	31158
ఓజిలి	16928	16079	33002
చిల్లకూరు	21347	20445	41792
వాకాడు	15371	15484	31105
కోట	23110	21111	44221
చిట్టమూరు	18484	17800	36284
నాయుడుపేట	17894	16976	34870
పెళ్ళకూరు	16831	15981	32812
తడవారిసత్రం	15744	15683	31427
సూళ్ళూరుపేట	12903	12707	25610
తడ	18845	18504	37349
మేజర్ పంచాయితీలు-			
కోవూరు	13488	13692	27180
కోవూరుపల్లి	4981	4856	9837
నాయుడుపేట	12727	12377	25104
శ్రీహరికోట	4470	4305	8775
సూళ్ళూరుపేట	16116	15988	32084
వెంకటగిరి	13828	13798	27626
మున్సిపాలిటీలు-			
నెల్లూరు	1,60,142	1,56,303	3,16,445
గూడూరు	27,718	28,244	55,962
కావలి	33,783	32,021	65,804
మొత్తం జిల్లాజనాభా	12 06,603	11 88,168	38,89,785

నెల్లూర్లో స్పెషల్ శారీ ఎగ్జిబిషన్ సేల్

5% డిస్కౌంట్

సువర్చలమ్మ మహిళా సభలో (మద్రాసు బస్టాండ్ వద్ద) ఏప్రిల్ 17, 18 తేదులలో జరీ ఎంబ్రాయిడరీ, ఫ్యాన్సీ, బెంగాలీ కాటన్ నెట్ కాటన్, హాండ్ ప్రింట్సు చీరల అమ్మకము పద్మాలొటెక్స్, బెంగుళూరు వారిచే నిర్వహించబడును.

గ్రంథసమీక్ష

(4 వ పేజీ తరువాయి)

మీ పద్యాలకు వ్యాఖ్యానాన్ని అని సంబోధించడం వల్ల ఆ సంకీర్తనలకే శ్రీ కొండమాచార్యుల వారి వ్యాఖ్యానాన్ని వ్రాసి దానిని సులభంగా అర్థం చేసుకొనడానికి మార్గం ఏర్పరిచి ఉండవచ్చును కదా. అలాగే ఆయన తెలుగులో ఉన్న సంకీర్తనలకు తెలుగులోనే పద్యరూపాను స్మృతిని వెం బడించడం వల్ల పాఠకులకు చేకూరిన ప్రయోజనమేమి? ఈ గ్రంథం చదువుతున్నప్పుడు ఇటువంటి సందేహాలు కలయక తప్పదు.

ఈ సందేహాల మాట ఎలావున్నా శ్రీ కొండమాచార్యుల ఈ రచన మాత్రం మధురంగాను, పాఠకుని హృదయాన్ని స్పృశించేదిగాను ఉన్నదని చెప్పడానికి సంకోచించవలసిన అవసరం లేదు.

శైవంలో మానవుని పశువుగాను, ఐహిక బంధాలను పాశముగాను, ముక్తిని ప్రసాదించే మహేశ్వరుని పశుపతిగాను వర్ణించి చెప్పే సంప్రదాయము ఉన్నది. ఈ గ్రంథం వైష్ణవ సంప్రదాయానికి చెందినదైనా రచయిత తన అకించనత్వాన్ని గూర్చి ఇలా విన్నవించు కొంటారు. (పద్య సంఖ్య 18)

పసులేమెయిగును ఎద్దే మేపను వేసి
తెసం పసుల సేయ దిద్దుకొంట్రు
పసుల నన్నటువంటి వానిని తెచ్చి మీ
సేవకు మెచ్చి రక్షించుకొనవె;

కానీ శైవమంటే రచయితకు, అనగా మూల సంకీర్తన రచయితకు గౌరవం ఉన్నట్లు కనబడదు. (పద్య సంఖ్య 6)

ఈశ్వరుని బూడిద నెఱ చక్షునువకు
దాసమ్ము సాదెనే పాపనుండు
ఎవనిమహిమ మార్కండేయుడెంచి పరమ
దైవతమ్మని వాదించి పట్టికొలిచె;
హరుని శిరమెక్కె నెవ్వని యంఘ్రితోయ
మతని భజియింతు నారాయణాద్రినాథు

శైవులకు మనస్తాపం కలిగించే భావాలు కలిగిన ఇట్టి సంకీర్తనలను కవిగారు పరిహరించి ఉండవలసింది.

కాని 'ఏకంసత్ విప్రా బహుధా వదంతి' అన్న వైదిక సూక్తిని కవిగారు పునరుద్ఘాటించారు. (పద్య సంఖ్య 85)

నీపేరు నానార్థ నెంకొన్నయట్టులే
యందరి నోళ్లలో నాడుచుండు;
పలు పర్ణములతోడ పరగుపెక్కగు పేరు
శివ ధరించుట యందుకొరకు?

నిజమైన భక్తుడు ఐహికసుఖములను ఆశించి భగవంతుని ప్రార్థించడు. ప్రకృతు మోక్షమునుకూడా వాంఛించడు. (పద్య సంఖ్య 40)

సామీప్య సారూప్య సాయుజ్య సాలోక్య
ముల నిమ్మనుచు వేడబోవ విన్నా!
ఉపయించో దివియందో పొం
దనోఅందో

దాసులతో సహవాసమిమ్ము
ఈ భావమే:
నీ పాద కమలంబు సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యమును నిలాం
బాపార భూతదయయును
తాపసమందార నాకు దయసేయగదే
అన్న ప్రసిద్ధ పద్యంలో కనిపిస్తుంది.

శ్రీకృష్ణుని శృంగార రసాధిదైవత్వాన్ని రచయిత 68వ పద్యంలో రమణీయంగా వర్ణించారు.

యాదవ కామినీ యౌవన వనములో
చరియించు గంధగజంబవీవు
సంభోగామా మనోజంబు సౌరభ్యమ్ము
మరగిన మత్త బంభరము నీవు
ప్రణయిని రుక్మిణీ బాహుపంజరములో
తహితులు కాణికంబవీవు
సతుల పదార్వేల జాంట కన్నెల్లల
కింపైన యుదు బింబవీవు.

భగవంతుని దృష్టిలో సర్వప్రాణులు సమానమే. కులభేదాలు మానవకల్పితాలే కాని, భగవత్సాన్నిధ్యాన్ని అందుకొనటానికి సోపానాలు కావు.

(పద్యసంఖ్య 108)

జంగపిల్లి వలన జవ్వాది పుట్టదా?
పుట్టదా గుల్లలో ముత్తియమ్ము?
పురుగు నీగలవల్ల పుట్టదా తేనియ?
బురదలో పుట్టదా సరసిజమ్ము?

సర్వమానవ సమానత్వాన్ని చాటుతున్న ఈ పై పద్యం గుర్తు వుంచుకోదగినది.

ఈ గ్రంథం కొన్ని చక్కని పలుకుబడులకు నిధి అని చెప్పవచ్చును. ఉదాహరణకు:

1. శిరసుంద మోకాలసేన పట్టినయట్లు (ప 118)
2. సివమెత్తి రొమ్ము గ్రొక్క (ప. 30)
3. కొండంత పైడిని గొనకాని వెలయిచ్చి గుప్పెడు కలగూర గొనుటకాదె (ప. 128)
4. పులిని వేటాడగా బోయి పూరేడును బట్టితెచ్చి ప్రమోదపడుటగా దె (ప. 123)

కొన్ని సందర్భాలలో ఒకేభావ పునరావృత మైనట్లు కనబడుతుంది.

115 వ పద్యంలోని:

వెల్లవారికి నన్నమిల ప్రాణమైయుండు
నల్లసరోగికి నడుచియగును.

అన్న భావమే 145 వ పద్యంలో:

అందరు రతిగాను నన్నము రోగికి

ప్రత్యమ్నాయ రీతిగా పేగిపేయు

అని మూహా తర్వాతి. కొన్నిచోట్ల విపులమైన వివరణ ఇవ్వనట్లు ఇతే కవిగారి భావం పూర్తిగా అర్థమయ్యేది కాదు. ఉదాహరణకు 179 పద్యంలోని 'పిశాచేశ్వరుడు', 123వ పద్యంలోని 'ఘంటాకర్ణుడు', 181వ పద్యంలోని 'శైవకుడు', 'విప్రమార్గప్రవర్తుడు', 'యయాతి' మొదలైన పౌరాణిక పురుషుల వృత్తాంతము కవిగారు సమకూర్చిన వ్యాఖ్యానంలో సమగ్రంగా లేదు. 26వ పద్యంలోని;

మరి తులసికి మాత్రమ్ముగ తోడు
విహావరమ్ములను దా వీయనోపు

అన్న వాక్యంలో కర్తృపదం లోపించి నట్లున్నది. ఆ పద్యానికి ఇచ్చిన లఘు వ్యాఖ్యానాన్ని బట్టిచూస్తే ఆ కర్తృపదం 'నీపూజ' అని అర్థమవుతుంది.

మొత్తంమీద ఇది ఒక ఉత్తమ గ్రంథమని నిస్సందేహంగా చెప్పవచ్చు. ★

చిత్రసమీక్ష

(7 వ పేజీ తరువాయి)

కూడా తన్మయుడు విజయ భాస్కర్ వ్రాశారు. కథ గొప్పగా చెప్పుకోదగింది కాదు.

ఒక బాపనెర్ నడుపుతున్న జానీ (సురేష్) లలిత (అంజలి) అనే శ్రీమంతుల అమ్మాయిని ప్రేమిస్తాడు. తన డబ్బు మదంతో మొదట లలిత, జానీని నిరాకరిస్తుంది. తన తండ్రి వ్యాపారం దివాలా తియ్యటంతో లలిత పేదరాలవుతుంది. అప్పుడు కష్టాల్లో ఆదుకున్న జానీని పెళ్లి చేసుకోవాలనుకుంటుంది. కాని పరిస్థితుల ప్రభావంవల్ల లలిత, శంకర్ అనే అతన్ని పెళ్ళాడవలసివస్తుంది. లలిత, జ్యోతి అనే బిడ్డనుకని చనిపోతుంది. తండ్రి నిరాదరణకు గురైన జ్యోతి ఇల్లువిడిచి జానీ వద్ద కు చేరుతుంది. ఆ పాప తాను ప్రేమించిన లలిత కూతురని తెలిసికొని ఎంతో ఆప్యాయంగా చూసుకుంటాడు జానీ. ఇన్కమ్ టాక్సు రేసులో గెలవడంవల్ల జ్యోతి కోటీశ్వరురాలవుతుంది. అప్పుడు కళ్ళుతెరుచుకొని శంకర్ తాను జ్యోతికి గార్డియన్ కావాలనుకుంటాడు. జానీనుంచి జ్యోతిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తాడు. అక్కడి నుంచి ఫైటింగులు ప్రారంభమవుతాయి. జానీ నెగ్గుతాడు. ఇలా సాగుతుంది కథ.

స్క్రీన్ ప్లే లోపంవల్ల కథాగమనంలో వేగం లోపించింది. మాటల్లోనూ పెద్దగా విలువలేదు. దేవేంద్రన్ సంగీతంలో "చిన్నిచిలకరా, వరాలకొత్తల్లిరా, వెన్నెలొలికెరా" పాట కమ్మగావుంది. బేబీ జ్యోతి ముద్దుగావుంది. దాడిహాసన్, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, జెన్నీ, దినేష్, వినయ్ వారిపాత్రలు చక్కగా పోషించారు.

బెల్లు సెంటిమెంటు, శృంగారం, ఫైటింగులతో చిత్రం ప్రేక్షకులను గుప్పెట్లో పట్టేస్తుంది ఈ చిత్రం. ★

సినిమా

(7 వ పేజీ తరువాయి)

ఏప్రెల్ లో "విముక్తి

నెల్లూరీయుడు టి వెంకటసుబ్బయ్య సమర్పించే టి. వి. ఎస్. ఫిలిమ్స్ 'విముక్తి' చిత్రానికి ఇటీవల బొంబాయిలో పదిరోజుల పాటు రీ రికార్డింగ్, స్పెషల్ ఎఫెక్ట్స్, మిక్సింగులు జరిగాయి. సుమన్, గాయత్రి, రామిరెడ్డి, 'ఆహుతి' ప్రసాద్, కెప్టెన్ రాజు, బాబూమోహన్ ఆతిగాగలవారు నటించారు. సంగీతం: జె. వి రాఘవులు, మాటలు: కోటి లక్ష్మణరావు. సహనిర్మాత: టి. వగేష్ కుమార్, నిర్మాత: టి అశోక్ కుమార్, స్క్రీన్ ప్లే దర్శకత్వం: కోడి రామకృష్ణ. ★

సింహపురి

(4 వ పేజీ తరువాయి)

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు, మూలపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు మార్చి 26 నుంచి 6 తేది వరకు పేరుకుతగ్గట్టు బ్రహ్మాండంగానే జరిగాయి. ధర్మకర్తలమండలి అధ్యక్షుడు శ్రీ పట్టిగ చంద్రమౌళిరెడ్డి కొత్త మోజులో ఈ తిరునాళ్ళను దగ్గరుండి వైభవంగా జరిపించారు. మంచి కళాప్రదర్శనలు నిర్వహించారు. బాపు 'పెళ్ళిపుస్తకం' చిత్ర కథానాయిక కుమారి 'దివ్యవాణి' గరుడసేవ నాడు నృత్యప్రదర్శన చేసింది. వేణుగోపాలస్వామి దేవాలయంలో ఇటువంటి ఉన్నతస్థాయి సాంస్కృతిక ప్రదర్శనలు అరుదుగా కాని జరుగవు. అయితే ఈ స్థాయిలో జరిగే కార్యక్రమాలకు తగిన వేదిక, ఇతర ఏర్పాట్లు దేవాలయ ప్రాంగణంలో లేవు. అందువల్ల పై ఏడాది తిరునాళ్ళలోగా ఒక ఆధునాతన రంగస్థలం కట్టిస్తామని పట్టిగాబోతేలారు చంద్రమౌళిరెడ్డి. ఇక్కడే ఒక కళ్యాణమండపం నిర్మించే ప్రతిపాదన కూడా ప్రభుత్వాను మతి పొందిందని చెప్పారు.

ఈ బ్రహ్మోత్సవాలలో భరత కళాప్రపూర్ణ శ్రీ కోదాడ నరసింహారావు, సినీనృత్య దర్శకుడు శ్రీ కె వి. సత్యనారాయణల సంయుక్త ఆధ్వర్యంలో మహిషాసురమర్దని నృత్యనాటిక కూడా ప్రదర్శించారు.

పతుల వారిగా ధర్మకర్తల మండలి నిర్వహణను అప్పచెప్పి, దేవాలయానికి ఉపయుక్తమైన పోటీని సృష్టించారు శ్రీ వివేకానందరెడ్డి.

బాలాజీనగర్‌లో యువచైతన్య చలివేంద్ర

బాలాజీ నగర్‌లోని యువ చైతన్య యూత్ అసోసియేషన్ పెట్రోల్ సెంటర్ దగ్గర, ఆంధ్రాబ్యాంకి ఆవరణంలో చలివేంద్రం ప్రారంభించింది. సంస్థ అధ్యక్షుడు శ్రీ కె శ్రీకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ చలివేంద్రంను ఒక టెక్నీషియన్ ప్రారంభించారు. బాటసారులకు చల్లటి మజ్జిగ అందజేస్తున్నారు.

మార్కెట్ యార్డులో రైతులకు నష్టం జరగదు

నెల్లూరు మార్కెట్ యార్డులో సరకు లమ్మే రైతుకు ఎటువంటి పరిస్థితులలోనూ నష్టంవచ్చే ప్రసక్తిలేదని, అమ్మకాలు, సరకు నిల్వలకు తగిన వసతులన్నీ యార్డులో వున్నాయని, రైతులు ఈ వాస్తవం గ్రహించి, వేరుసెనగకాయలు, పెసర, మినుము వంటి వ్యవసాయ ఉత్పత్తులను యార్డుకే తెచ్చి అమ్ముకోవాలని ప్రత్యేక గ్రేడ్ కార్యదర్శి శ్రీ డి. వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. ★

శుభాకాంక్షలు

1989 జూన్‌లో జరిగిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ B. Ed., పరీక్షలలో మా విద్యార్థులు 56 మందికిగాను 50 మంది ఉత్తీర్ణులై 90% విజయాన్ని సాధించినందుకు వారికి మా శుభాకాంక్షలు.

యం. ఆరోగ్యం, M. A., B. Ed.,
కరెస్పాండెంట్
యూనివర్సల్ క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
డెక్కేమిట్ట-నెల్లూరు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

విజయమహల్ సెంటర్ బ్రాంచి
16/1600, రామమూర్తినగర్, నెల్లూరు
ఫోన్ : 27944

బంగారు నగల వేలం

ఈ దిగువ కనుపరచిన అకౌంట్లు బ్యాంకులో బంగారు నగలు కుదువ యుంచి అప్పుతీసుకొని ఎన్నినోటీసులు పంపినను అప్పుచెల్లించి నగలు విడిపించుకొననందున సదరు అప్పుదారులకు బంగారు నగలు 28-5-91 తేది సాయంత్రం 4 గంటలకు బ్యాంకు ఆవరణంలో బహిరంగ వేలం వేసి బకాయీలకు జమకట్టుకొనబడును వేలముద్వారా వచ్చిన సొమ్ము బాకీలకు సరిపోని యెడల చట్టరీత్యా చర్యతీసుకొని మిగిలిన బాకీ మొత్తము వసూలు చేయబడును ఏ కారణము తెలుపకనే వేలము తేది పొడిగించుటకు కాని లేక నిలుపుదల చేయుటకుగాని బ్యాంకువారికి సర్వహక్కులు గలవు.

లోన్ నంబరు	వస్తువుల వివరం	గ్రా
88	గాజులు, కాసుల పేరు, చెవి రింగులు	148
87	ఉంగరము-1	8.80
99	బంగారు చైను, గాజులు	99 40
SIB 13	నానుతాడు	16 80
AGR 32	లాకెట్టు చైను	54.20
AGR 44	గాజు నానతాడు	48 60

ఇతర వివరములు బ్యాంకు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును

- బ్రాంచి మేనేజరు

కంప్యూటర్‌తో మీ ఇంటి కట్టుబడి అంకణానికి రూ.15 మాత్రమే

అంకణానికి రూ. 2,000 మిగుల్చుకోండి.

ఎన్నోచోటంల్లో ఎన్నోసార్లు ఎంతో వ్యయప్రయాసంతో తిరిగి అవగాహన చేసుకొని, విదేశీ కంప్యూటర్ పరిజ్ఞానంతో Qualified Engineers చే మీ ఇంటి రూఫ్‌స్లాబ్, బీమ్స్, ఫౌండేషన్స్‌కు, కాంక్రీటు, స్టీలు ఎంత వాడాలి, ఎలా వాడాలి అనేది మా Qualified Engineers మా High Power కంప్యూటర్ ద్వారా మీకు అర్థమయ్యేలా వివరంగా అందజేస్తాము. మీ రూఫ్ స్లాబ్ కేవలం అంకణానికి రూ.15/- ఫీజుతో అందజేస్తాము.

ఒక్కసారి ఆలోచించండి ?

మనం మూడు అంతస్తులకు ఒక్క పిల్లర్ (కాలమ్) కు మనూరు 5 అడుగుల పాడవు, వెడల్పు పునాదిలో (Foundation) ఎంత కమ్మి, కాంక్రీటు నింపుతున్నాము. అలాగే బీమ్స్, కాలమ్స్, స్లాబ్‌లలో కూడా ఎంత వృధా చేస్తున్నాము. ఇలాగ అయితే విదేశాలలో 80 నుండి 90 అంతస్తులకు ఎంత స్టీలు, కాంక్రీటు వాడాలో మీరే ఆలోచించండి

అఖిల కంప్యూటర్ ఎయిడెడ్ సివిల్ ఇంజనీరింగ్ సర్వీసెస్

- పి.వి.యమ్. కాంప్లెక్, (పద్మావతీ టాకీస్-S.B.I దగ్గర) నెల్లూరు. P3031

A
BC

అబ్రార్ కోచింగ్ సెంటర్

(హోటల్ శివం ఎదురుగా)-ఆచారివీధి-నెల్లూరు ☎ 28892, 27893

1991 పాలిటెక్నిక్ & A.P.R.J.C. ప్రవేశపరీక్షలకు

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ శిక్షణ

I బ్యాచ్ 12-4-91
II బ్యాచ్ 23-4-91

ఇంటర్ (M.P.C. & Bi.P.C.) గ్రూపులు
సీనియర్ క్లాసులు : 9-5-91
జూనియర్ క్లాసులు: 2-6-91

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ లాంగ్‌టర్మ్ బ్యాచ్-శిక్షణాకాలము- 70 రోజులు
వ్యక్తిగత పర్యవేక్షణ క్రొత్త సిల్లబస్ ప్రకారము సంపూర్ణమైన మెటీరియల్

* పోలిటెక్నిక్ "సీటు గ్యారంటీ" బ్యాచ్ కలదు.
* విద్యార్థినీ విద్యార్థులకు పరిమిత హాస్టల్ వసతి కలదు.
* పూర్తి ప్రాక్టికల్స్ వసతితో రెసిడెన్షియల్ ఇంటర్‌మీడియెట్ కోర్సు కలదు.

ABRAR COACHING CENTRE

ఫోన్: 26905

మన పురోభివృద్ధి, దేశ భవిష్యత్తు పిల్లలను తీర్చిదిద్దటంలోనే వుంది!

అందుకే మీ పిల్లల విద్య, వైజ్ఞానిక శిక్షణకు వ్యాపారనరళిలో కాకుండా అంకిత భావంతో పనిచేసే అర్హత, అనుభవంగల సుశిక్షితులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణ నిప్పిస్తున్నాం

మా స్కూల్లో చేర్చండి - మీపిల్లల భవిష్యత్‌కు బంగారుబాట వేయండి.

వ్యాను, బస్సు, హాస్టలు, ప్లేగ్రౌండు తదితర అన్ని సౌకర్యాలు కలవు

LKG నుండి VIII వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి

SIDDARTHA CENTRAL SCHOOL

సిద్ధార్థ సెంట్రల్ స్కూల్

సువిశాలమైన స్థలంలో స్వంత భవన నిర్మాణం జరుగుతున్న స్కూలు.

3/489, లక్ష్మీపురం — నెల్లూరు

వివరాలకు ఆఫీసునందు సంప్రదించండి.

Mrs. M. Vijayalakshmi
CORRESPONDENT. M.Sc., B. Ed.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore